# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 13, జనవరి 2025 | 16 పేజీలు




2 లో..

## ఐలోని మల్లన్న

# శరణు శరణు..



ఐనవోలు,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటిగా ఐనవోలు శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయం విరజల్లు తుంది. ప్రతి ఏటా మకర సంక్రాంతి నుండి ఉగాది వరకు అత్యంత వై భవంగా ఉత్సవాలు జరుగుతాయి . ఆదివారం ధ్వజరోహణంతో ఉత్సవాలు ప్రారంభం కాగా వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఐనవోలు వైపు దారి పట్టి త రలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తజనంతో సందడిగా మారింది. ఉదయం తెల్లవారు జామున భ క్తులు ఆలయానికి చేరుకొని విడిది చేశారు.వేకువ జామునే అర్చకులు స్వామి వారికి మేలుకొలుపు తర్వా త శైవాగమ పద్ధతిలో అభిషేకాలు స్వామివారి కళ్యాణం, రుద్రాభిషేకా లు నిర్వహించారు.భక్తులు పట్నాలు వేసి బోనం వండి భక్తిశ్రద్ధలతో మల్లన్నకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ఒడిబియ్యం, వస్త్రాలు, ముత్తైదు సామాగ్రి ముట్ట చెప్పారు. ఒగ్గు పూజారులు పట్నా లు వేసి పూర్వీకులను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలిగించి శివ తాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షణ చేశారు.ఆలయ ప్రాంగణం భక్తజనంతో పోటెత్తింది. భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

వేలాదిగా
తరలివస్తున్న భక్తజనం
మల్లన్నను
దర్శించుకున్న
ఎమ్మెల్యే, టెస్కాబ్
చైర్మన్ మార్నేని
నేడు భోగి
పర్వదినం...

16లో..

## జనగామలో

# హత్య కలకలం..



### రెండేళ్లక్రితం పెంచుకున్నకక్షతోనే నెలకొన్న హత్య..!

### పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు..?

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రెండేళ్ల క్రితం జరిగిన సంఘటనపై కక్ష పెంచుకొని జనగామ జిల్లాకేంద్రంలోని వినాయక బార్ వెనుకాల వెంకన్న(30) అనేవ్యక్తిని ముగ్గురు వ్యక్తులు హత్యకు దారితీసిన సంఘటనపట్ల కలకలం రేగింది... సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...మృతుడు జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో వెంకన్న అనేవ్యక్తి కోతులను ఆడించుకుంటూ రైల్వేపట్టాలపై పడిఉన్న శవాలను తరలిస్తు జీవనోపాధిపొందుతుంటాడని తెలిసింది. కాగా, గత రెండేళ్ల క్రితం రైల్వేస్టేషన్‌లో కొందరు వ్యక్తులు సిగరేట్ తాగేందుకు వచ్చి అందులో ఒకరు సిగరేట్ తాగుతుండగా అక్కడే ఉన్న ప్రభుత్వ రైల్వేపోలీస్ సిగరేట్ తాగే వ్యక్తిని కొట్టడంతో పాటు అక్కడే రైల్వేస్టేషన్‌లో ఉన్న వెంకన్న కూడా సదరు వ్యక్తిపై చేయి చేసుకోవడం జరిగిందని తెలిసింది.




## రైతు భరోసా కోసం

# రైతన్నల ఎదురుచూపు..

### గత రెండు సీజన్లకు మొండి చేయి చూపిన ప్రభుత్వం..

### జనవరి 26 నుండి ప్రారంభిస్తామని ప్రభుత్వ ప్రకటన

16 లో..



ప్రభాతవార్త ప్రతినిధి , వరంగల్ :

తెలంగాణలో 70 మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని వారిని ఆదుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి వ్యవసాయ రంగాన్ని స్థిరీకరించాలనే ఆశయంతో గత ప్రభుత్వం ఫిబ్రవరి 25 2018 లో మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది మొదటిసారి ఎకరానికి ఎనిమిది వేల చొప్పున ప్రారంభించి తర్వాత పదివేల వరకు పెంచి 2023 వరకు 11 సార్లు రైతుబంధువేసి రైతులను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన ఈ పథకం ఇంకా మెరుగుపరిచి రైతులను ఆదుకుంటామని గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి రాగానే రైతు బంధు స్థానంలో రైతు భరోసా అనే పథకం ప్రవేశపడతామని గత ప్రభుత్వం ఎకరానికి 10,000 ఇస్తే మేము ఎకరానికి 15000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలో వచ్చి సంవత్సర కాలం పూర్తయిన ఇంతవరకు రైతు భరోసా వేయకపోవడంతో రైతులు తీవ్ర నిరాశతో కాలం వెళ్లదీస్తున్నారు.. వరంగల్ జిల్లాలో 90 వేల మంది రైతులు ఎదురుచూపు గత డిసెంబర్లో ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతుబంధు వేస్తామని దాదాపు 7200 కోట్లు సిద్ధం చేయగా..

# ఐలోని మల్లన్న శరణు శరణు...

**మొదటిపేజీ తరువాయి**

**స్వామివారికి ప్రత్యేక పూజలు...**

స్వామివారికి ఒగ్గుపూజారుల మేలుకొలుపు తర్వాత శైవాగమ పద్ధతిలో అర్చకులు నూతన వస్త్రాలంకరణ, విగ్నేశ్వర పూజ, పుణ్యహవాచనం, ధ్వజరోహణం, మహన్యాస పూర్వక, ఏకదశ రుద్రా భిషేకం, మహా నివేదన, నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.

**విధుల్లో ఆయా శాఖల అధికారులు....**

రెవెన్యూ, ఎక్సైజ్ , వైద్య, ఆర్డబ్ల్యూ ఎస్, పోలీస్ శాఖల అధికారులు జాతరలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పులిగిల్ల రవీందర్, మామునూర్ ఏసిపి తిరుపతి నేతృత్వంలో ప ర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై పస్తం శ్రీనివాస్ జాతర నిర్వహణను పర్య వేక్షించారు. మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే, టెస్కాబ్ చైర్మన్ మార్నేని... వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీం దర్ రావు స్వామివారిని దర్శించు కున్నారు. ముందుగా వారికి ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, అర్చ కులు ఆలయ సాంప్రదాయం ప్రకా రం స్వాగతం పలికారు. స్వామివారి ని దర్శించుకున్నాక ఎమ్మెల్యే, టెస్కాబ్ చైర్మన్ తో పాటు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులకు శేష వస్త్రాల తో సత్కరించి తీర్థప్రసాదాలు అంద జేశారు. ఎమ్మెల్యే, నూతన ఉత్సవ కమిటీ సభ్యులను టెస్కాబ్ చైర్మన్ శాలువాలతో సత్కరించి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏ ర్పాట్లు చేసే విధంగా అధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించామ న్నారు. నూతన ఉత్సవ కమిటీ ని యమించామని వారు భక్తులకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తారన్నారు. వీఐపీలు సైతం టికెట్ తీసుకొని స్వామివారిని దర్శించు కోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు









## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**రఘునాథపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :**

స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండలఅధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు యాదవ్ హాజరై మాట్లాడుతూ.. భారతజాతిని మేల్కొల్పిన వైతాళికులు, హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు, కాయం నిండా దేశభక్తిని నింపుకొని, కార్యాచరణయే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి, దేశమే దేహంగా జీవించిన మహర్షి, తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి, యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానంద అని విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని బోధనలను ఆదర్శంగా తీసుకొని అతని స్ఫూర్తితో తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం యాదవ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోల్లఅఖిల్, బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చెవ్వ రాజు ముదిరాజ్, ఉడుత రంజిత్ యాదవ్, వల్లాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రఘునాథపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ హైస్కూల్‌లో 2005-06బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఖిలషాపూర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులందరి



ఆత్మీయ పలకరింపుల నడుమ నాటిమధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోటచేరి నాటి జ్ఞాపకాలతో ఆనందంగా గడిపారు. చిన్ననాటి నాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను, హైస్కూల్ హెచ్ఎం భారతి రవీందర్‌లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి అనుభవాలను ప్రస్తుతం వాళ్ల చేస్తున్న వృత్తి ఉద్యోగాలు, కుటుంబసభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. హైస్కూల్ ఆవరణ మొత్తం ఒకపండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రాచార్యులు నంది పురస్కారం అర్వనపల్లి వాసుల హర్షం

**కేసముద్రం, జనవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని అర్వనపల్లి గ్రామానికి చెందిన జ్యోతిష్య పురోహితులు వరంగంటి రాఘవేంద్రచార్యులును నంది పురస్కారం వరించింది. హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నంది పురస్కార మహోత్సవంలో 2025 సంవత్సరానికి గాను ఆయన ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్రాచార్యులు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పురస్కారం అందజేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, తెలుగు వెలుగు వ్యవస్థాపకులు పోలోజు రాజ్‌కుమార్, విశ్వకళా విరాట్ బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతికృష్ణ, కవి గుర్రం జాషువా వారసురాలు అమృతపూడి రేవతి, సాహితివేదిక సభ్యులు పాల్గొన్నారు.

## కల్వలలో పూర్వ విద్యార్థుల సందడి

**కేసముద్రం, జనవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని కల్వల జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఆదివారం సందడి చేసారు. ఆ పాఠశాలలో 2009-10 సంవత్సరంలో ఎస్ఎస్‌సి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని అభ్యుదయ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనం అపూర్వంగా కొనసాగింది. ఈ సందర్భంగా తమకు అప్పట్లో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సమ్మేళనానికి ఆహ్వానించి వారిని గౌరవంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులుగా ఆనాటి అనుభవాలను, అనుభూతులను నెమరువేసుకున్నారు. ఈ వేడుకలో ఆనాటి గురువులు కొత్త జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, అనురాధ, పూర్వ విద్యార్థులు హరీష్, ముఖేష్, యాకన్న, అశ్విని, స్వప్న, అంజలి, వెంకటేష్ పాల్గొన్నారు.

## యంగ్‌స్టార్ యూత్ సంబురాలు

**కేసముద్రం, జనవరి 12, ప్రభాతవార్త**

యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రంలో సంక్రాంతి పర్వదిన సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో వృత్తి, ఉపాధి రీత్యా స్థిరపడిన కేసముద్రంకు చెందిన మిత్రులందరినీ ప్రతి సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఒకే వేదిక మీదికి తెస్తున్న ఓలం శ్రీనివాస్‌ను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వరంగల్ భద్రకాళి అమ్మవారి శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేసి అభినందించారు. భద్రకాళి ఆలయ మాజీ ధర్మకర్త టి వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన మిత్రులు శివకుమార్, రాజబాబు, దుశాంత్‌కృష్ణ, మారగాని కృష్ణ, లింగమూర్తి, శ్రీనివాస్, మారుతి, ప్రసాద్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కబడ్డీ రాష్ట్ర క్రీడలు

**కేసముద్రం, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి తండ్రి చెన్నకృష్ణారెడ్డి, సోదరుడు పురుషోత్తంరెడ్డిల స్మారకార్థం కేసముద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ క్రీడోత్సవాలు రెండవరోజు ఆదివారం విజయవంతంగా కొనసాగాయి. రెండవరోజు క్రీడలను మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డితో పాటు పలువురు నాయకులు ప్రారంభించారు. రెండవరోజు సాయంత్రం వరకు అండర్-17 బాలుర విభాగంలో 16 జట్లు, బాలికల విభాగంలో 8 జట్లు, సీనియర్ మెన్ విభాగంలో 7 జట్లు, విమెన్ విభాగంలో 4 జట్లు లీగ్ కం నాకౌట్ పద్దతిలో ఆడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడోత్సవాలను రెండవరోజు ప్రారంభించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తేరాలశ్రీనివాస్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, కదిర సురేందర్, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి, రూరల్ సిఐ సర్వయ్య, ఎస్ఐ మురళీధర్‌రాజు, న్యాయవాది జలేందర్, అల్లం వెంకటేశ్వర్లు, వీరభద్రం, మురళి, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు ఉండగా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు చెడుపల్లి ఐలయ్య, కొప్పుల శంకర్‌లు క్రీడోత్సవాల్లో పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మందుల పంపిణి

**కేసముద్రం రూరల్, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని కోరుకొండ పెల్లి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆర్‌సిఎం, బిఎంఐల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచితంగా మధుమేహ, బిపి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖరరావు, క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్, సెక్రటరి లక్కాకుల సత్యనారాయణ, ఫాస్ట్ జెర్సి ఎర్నం శ్రీరాములు, సభ్యులు శామకూరి నర్సయ్య, మదిపెద్ది వెంకటేష్, దాసరి స్రవంతి, బిఎంఐ హెల్త్ న్యూట్రిషియన్ అడ్వైజర్ జి.కృష్ణ, ఈ.రామకృష్ణ, ఆర్.మధుకర్, జి.సౌజన్య, సి.హెచ్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :** రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్‌ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీలోని పరీక్షల విభాగము దగ్గ ఆదివారం ఓటర్లను కలిసి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కొరకు కాపాడటంలో గత ఆరు సంవత్సరాల నుంచి అలుగుబెల్లి నర్సిరెడ్డి విరోచితమైన కృషి చేయడం జరిగింది కాబట్టి మరొకసారి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, అధ్యాపకులు డాక్టర్‌నవీన్, డాక్టర్ రవీందర్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ కవిత, డాక్టర్ హరిశంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ఇంటర్‌యూనివర్సిటీ పురుషుల రెజ్లింగ్‌జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 12 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పురుషులజట్టును ఎంపిక చేసినట్లు క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒకప్రకటనలో తెలిపారు. పంజాబ్ రాష్ట్రం బటిండాలోని గురుకాశీ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

# రెడ్‌స్టార్ డోనర్స్ క్లబ్ ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయం

గార్ల, జనవరి12 (ప్రభాతవార్త):
అత్యవసర సమయాల్లో సమాచారం అందుకొని రోగులకు రక్తదానం అందిస్తు రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయమని గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ అన్నారు. రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ ప్రాంగణంలో రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని కమిటిసభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కులాలు, మతాలు తారతమ్యం లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రతిఒక్కరికి మేమున్నామని ముందుకు వచ్చి రక్తాన్ని అందించి ప్రాణాలను నిలబెట్టి కుటుంబాలకు బరోసా అందించడం కమిటి సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పినిరెడ్డిగూడెం గ్రామంలో యువత క్లబ్‌గా ఏర్పడి రాష్ట్రంలో నలుమూలలకు విస్తరించి తమ సేవలు అందిస్తు వారికి ప్రత్యక్ష దైవాలుగా హృదయాలో



నిలుస్తున్నారని సూచించారు. ఇదే స్ఫూర్తిగా భవిష్యత్‌లో మరింత సేవా కార్యక్రమాలను పెంచుకుంటు ముందుకు పోవాలని సూచించారు. సమాజ అభివృద్దికి, సేవా కార్యక్రమాల్లో, రక్తదానకార్యక్రమాలలో యువత ముందుకు రావాలని సూచించారు. అనంతరం ముఖ్యఅతిథిలు మాట్లాడుతు ప్రస్తుతం తలసీమియా వ్యాదితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలకు బరోసాగా నిలవాలని రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు రక్తాన్ని అందించేందుకు ముందుకు రావడం, దీనికి సహకరిస్తు 25మంది రక్తదానం చేయడం అభినందించాల్సిన విషయమని, యువత సమాజ శ్రేయస్సు కోసం ముందడుగు వేస్తు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం సిఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాషలను రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌సి వైద్యులు డాక్టర్ హన్మంతరావు, మాజీఎంపిపి మాలోత్ వెంకట్‌లాల్, సొసైటి వైస్‌చైర్మన్, మాజి సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, జిల్లాకాంగ్రెస్ నాయకులు గుండా వెంకటరెడ్డి, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు హథీరాంనాయక్, సిపిఎం నాయకులు అలవాల రామకృష్ణ,వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, కమిటి కన్వీనర్ సిహెచ్ కొండల్‌రావు, కోకన్వీనర్, వంగూరి ప్రణయ్, సభ్యులు కొండయ్య, ఉపేందర్, నరేష్, శ్రీను, చందు, వెంకటేష్, రణదీర్, తదితరులున్నారు.

# వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకాన్ని అందుకున్న గార్ల డిగ్రీకళాశాల విద్యార్థిని

గార్ల, జనవరి12 (ప్రభాతవార్త):




గార్లమండల ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బీకాం కంప్యూటర్ అప్లీకేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వి. భావన వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు తెలిపారు. కోదాడ సూర్యపేట తేజా టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన ఓపెన్ తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025లో 71కేజిల సీనియర్ కెటగిరి విభాగంలో సిల్వర్ మెడల్‌తో పాటు జూనియర్ విభాగంలో బంగారు పతకంను సాధించిందన్నారు. బంగారు పతకాన్ని సాధించినందుకు భావన తల్లిదండ్రులు, చదువుతున్న కళాశాలకు ఎంతో గర్వకారణమని, గ్రామం నుండి తమ నైపుణ్యాలను వెలికితీసి ప్రతిభ కనబరిచి బంగారు, సిల్వర్ పతకాలను గెలుచుకోవడం అభినందనియమని ప్రిన్సిపల్‌తో పాటు బాలికను అధ్యాపక బృందం అభినందించారు.

# సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాలి

గార్ల, జనవరి12 (ప్రభాతవార్త):



కంప్యూటర్ యుగంలో ఉన్నా మన దేశసంస్కృతి సాంప్రదాయాలను నిర్లక్ష్యం చేయకుండా కాపాడుకుంటు భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై షేక్ రియాజ్‌పాష సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐద్వ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో మన సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తు చేయడానికి, మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ముగ్గుల పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీమైన కార్యక్రమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి మహిళలు ముందుకు రావాలని, తమ నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. ముగ్గుల పోటీలో రావూరి మేఘన ప్రథమ స్థానంలో, వెంగళి సంధ్యారాణి, ద్వితీయస్థానంలో, బి.శిరీష తృతీయస్థానంలో, జి.హర్షిత నాల్గొస్థానంలో నిలవగా, అనంతరం గెలుపొందిన వారికి బహుమతులతో పాటు పాల్గొన్న 25మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులను దాతలు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ దంపతులు, చింత ఎల్లయ్య కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వారు అందించారు. ఈకార్యక్రమంలో ఐద్వ మండల కార్యదర్శి వంగూరి కొండయ్య, ఐద్వ, డివైఎఫ్ఐ నాయకులు తాళ్ళపల్లి రమా, చింత మౌనిక, బి.లక్ష్మీ, కందునూరి సుజాత, పద్మ, నరేష్, ఉపేందర్, చందు, సిహెచ్ కొండల్‌రావు, ప్రవీణ్, మాజీ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, అలవాల రామకృష్ణ, సంగు నాగరాజు, తదితరులున్నారు.

# పారితోషికాలను వెంటనే విడుదల చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో (ప్రభాతవార్త)



ధూప దీప నైవేద్య అర్చకులకు తక్షణమే పారితోషికాలను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర దూప దీప నైవేద్య అర్చకుల సమాఖ్య రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య డిమాండ్ చేశారు. గత నాలుగు మాసాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధూప దీప నైవేద్య అర్చకులకు కనీస వేతనము విడుదల చేయనందున ఆర్థికంగా ఆయా కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధూప దీప నైవేద్య అర్చకులకు ఇచ్చే కనీస వేతనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంక్రాంతి లోపు విడుదల చేయాలని కర్నే సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



భూపాలపల్లి క్యాంప్ ఆఫీస్ లో ఆదివారం ఉదయం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నియోజవర్గంలోని భూపాలపల్లి పట్టణంతో పాటు భూపాలపల్లి రూరల్, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 119 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.32,65,500 విలువైన చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

**ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...**

ఆదివారం కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ గారి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఏర్పాటుచేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం కేకు కోసి పలువురు కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యే తినిపించారు. క్యాలెండర్లు డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే.. క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ అనంతరం పెరిక(పురగిరి క్షత్రియ) కుల సంఘం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి క్యాలెండర్ , చెల్పూర్ కేటీపిపి బల్కర్స్ అండ్ ఫ్లైయాష్ ట్రాన్స్‌పోర్ట్ ఓనర్స్ సొసైటీ వారి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# ప్రభుత్వ పథకాలపై అధికారుల సమీక్ష

గణపురం జనవరి 12 (ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలపై ఆదివారం అధికారులు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,స్పెషల్ ఆఫీసర్ జిల్లా వెటర్నరీ అధికారి ఏ. కుమార్ స్వామి ఎంపీడీవో, ఎల్ భాస్కర్ ఏపీవో సిహెచ్ రాజు, వ్యవసాయ అధికారి డి ఐలయ్య ల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని రైతు వేదికలో నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలపై ఈ సమావేశంలో చర్చించారు. సంబంధిత కమిటీలు పూర్తి సమాచారంతో ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ముసాయిదా జాబితాను తయారు చేయనునట్లు అధికారులు తెలిపారు. తేదీ 21 నుండి 24 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా తయారుచేసిన ముసాయిదా జాబితాలను గ్రామసభలు పరిశీలనకు, అభ్యంతరాలు తెలుపేందుకు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

# యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

## బిజెపి మండల అధ్యక్షులు నవీన్ రావు

గణపురం జనవరి 12 (ప్రభాతవార్త



స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శమని బిజెపి గణపురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా గణపురం మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సోమా దామోదర్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ మిట్ట కుమార్ , బూత్ అధ్యక్షులు వడ్డెం రాజశేఖర్, సాయి కుమార్ బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నిండ్ల సమ్మయ్య, కర్రె కొమురయ్య,డాకూరి కృష్ణా రెడ్డి, జెట్టి శివ, రాణి,మేకల సమ్మయ్య, రాజ శేకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుని పరామర్శ

టేకుమట్ల జనవరి 12 (ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు రామ్ రామచంద్ర మాదిగ ఇటీవల బస్సు ప్రయాణం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుకు గాయం కాగా. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ శనివారం రామ్ రామచంద్ర మాదిగ ను పరామర్శించి ప్రమాద శాతుకు గల కారణాలను అడిగి తెలుసుకుని వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసించి. 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వంతడుపుల సురేష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, ఎం వై ఎస్ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణిగుంట సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కన్నూరిసారయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు అక్కల రాజయ్య, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేనుకుంట్ల శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, కట్కూరి కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## టిపిసిసి ఉపాధ్యక్షురాలుకు ఘన సన్మానం

*కాటారం, జనవరి 12, ప్రభాతవార్త*



రాష్ట్ర మహిళా టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన అంగోతు సుగుణకి ఆదివారం కాంగ్రెస్ నాయకులు చిరు సన్మానం చేశారు. శాలువా కప్పి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరిరమేష్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, మంత్రి ప్రభాకర్, బెడిక గౌరక్క, అయితా శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

*కాటారం, జనవరి 12, ప్రభాతవార్త*



బీజేపీ కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర గల స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ..యువత స్వామి వివేకానంద ఆశయాల సాధన కోసం పని చేయాలి అని, దేశం, ధర్మం కోసం పని చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, నాయకులు జిల్లెల్ల శ్రీశైలం, మంత్రి సునీల్, బొంతల రవి, బొడ్డు శివ, చీర్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న 200405 పదవ తరగతి విద్యార్థులు

*మల్హార్ రావు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 05 విద్యా సంవత్సరం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులతో అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆనందంతో గడిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు కృష్ణమాచారి, మల్క మధుసూదన్ , సత్యనారాయణ, శ్రీనివాస్, ఏకాంబరం మరియు విద్యార్థులు రమాదేవి, శ్రీజ, శ్రీలత, కళ్యాణి, కోట మహేష్, కేసరపు రవి, పులిగంటి సురేష్, చింతల సంతోష్, అంగజాల సంతోష్, తిక్క శ్రీకాంత్, బోనగిరి లక్ష్మణ్, సమ్మయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద స్మారక ముగ్గుల పోటీ కాళేశ్వరం

*జనవరి 12 ప్రభాతవార్త మహాదేవపూర్*

మండలం కాళేశ్వరం జిల్లాపరిషత్ పాఠశాల ప్రాంగణం లో ఈనెల 14న దిగవంత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం మహాదేవపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకరి రమ్య రాజబాబు ఆధ్వర్యంలో సంక్రాతి పండగ రోజున ముగ్గుల పోటీలు నిర్వహిస్తునట్లు నిర్వాహకులు తెలిపారు గ్రామానికి చెందిన ఆసక్తి గల మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొనాలనుకుంటే సుదీర్, ప్రవీణ్, మమత 8106863538, 9603087827,9573773764,సంప్రదించాలని వారు కోరారు మొదటి బహుమతి 5016,రెండవ బహుమతి 2516 అని ఒక ప్రకటనలో తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి అప్పగింత

*మహాదేవపూర్, జనవరి 12, ప్రభాతవార్త*



మహదేవపూర్ గ్రామానికి చెందిన మీర్జా ముబీన్ అను అతడు తనకు చెందిన రెడ్ మీ కంపెనీ 09 మోడల్ మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు. కాగా మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోను గుర్తించగా, ఎస్సై కె.పవన్ కుమార్ అతడికి అప్పగించడం జరిగింది.

## వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

*మల్హార్ రావు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*




మండల కేంద్రమైన తాడిచర్ల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం వివిధ శాఖల అధికారులతో తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇల్లు లాంటి పథకాలలో లబ్ధిదారుల ఎంపికకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో మరియు పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశానుసారం సర్వే మరియు క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం ఉంటుందని ఇందుకు అధికారులు మరియు సిబ్బంది పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీజ, ఏపీవో గిరి హరీష్ మరియు వివిధ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు , గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పెద్దగా శబ్దం చేస్తూ తిరుగుతున్న వాహనం సీజ్

### కాటారం యస్.ఐ. యం. అభినవ్..

*కాటారం, జనవరి 12, ప్రభాతవార్త*



టూవిలర్ వాహన దారులు . తమ బైకులకు సాధారణంగా ఉండే సైలెన్సర్ ర్లను తీసేసి, పెద్దగా శబ్దం చేని సైలెన్సర్లను పెట్టుకొని. ప్రధాన రహదారిపైన, మరియు ప్రధాన కూడళ్లలో, వీధులలో పెద్దగా శబ్దం చేస్తూ, తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం ఎస్సై ఎం. అభినవ్ తలిపారు. ఆదివారం దిన, మహముత్తారం మండలం సింగంపల్లి గ్రామస్థుడు కుర్సం శాంతకుమార్ (38) తన యొక్క " స్ప్లెండర్ ప్లస్ టైరుకు (పెద్ద శబ్దంని సైలెన్సర్ ను అమర్చు, కొని, గారే పల్లి ప్రధాన చౌరస్థాలో పెద్ద శబ్దం చేస్తూ తిరుగుతుండగా వెంటనే అతడిని అదుపులోకి తీసుకోని, అతనిపై కేసు నమోదు చేసి, బైకును సీజ్ చేసినట్లు తెలిపారు.వాహనదారులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, హెల్మెట్ ధరించి, వాహనాలను నడపాలిని ఎస్సై అభినవ్ తెలిపారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

*మహాముత్తారం, జనవరి 12, ప్రభాతవార్త*



మహముత్తారం మండలం మీనాజీపేటలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం మరియు శ్ఎంపీ ప్రియాంక గాంధీ పుట్టిన రోజు సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశి రాజ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాల్యం నుండే ఆధ్యాత్మికతను మరిలిన మహాయోగి, ఎన్నో క్షేత్రాలు తిరిగి మన దేశ ఔనత్యాన్ని చాటిన భారతమాత ముద్దుబిడ్డ, ప్రతి మాటను సూక్తిగా పలికించిన, భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత, స్వామి వివేకానంద అన్నారు, నూతన రాజకీయాల్లో లేడీస్ సింగం యువ రాజకీయాన్ని ముందుకు నడుపుతున్న లీడర్, రాజకీయ క్షేత్రంలో నేటితరం ధైర్యం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు వాయినాడు ఎంపి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు గంట దేవేందర్ రెడ్డి, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరు రవి, నాయకులు మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, ఒడేటి రాజేందర్ రెడ్డి, తిప్పని రాజశేఖర్. మరియు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో ఘనంగా వివేకానంద 162వ జయంతి వేడుకలు

*కాటారం, జనవరి 12, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రామకృష్ణ పరమహంస శిష్యుడై ఆస్తికుడై వేదాంత సన్యాస ఆశ్రమం స్వీకరించిన వేదాంత భాస్కరుడు వివేకానందుడు అని తెలిపారు. చికాగో



మహానగరంలో సర్వమత మహాసభలో సోదరీ సోదరీమణులారా అని సంబోధించి స్వభాషకు మన సంస్కృతికి జీవం పోసిన స్వదేశ ప్రేమికుడు అని, సర్వ మతాలకు పట్టుకొమ్మ హైందవ ధర్మమని, వివేకానందుని ఆశయాలు, బోధనలు మానవాళికి శిరోధార్యం అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు మాట్లాడుతూ.. ఆకాంక్షితుడు వివేకనందుడని కుల, మత, జాతి, రంగు బేధాలు లేని విశ్వ మానవ ప్రేమ సోదర భావం పెంపొంద లేనని స్వప్నించిన స్థాపికుడు స్వామి వివేకానందుడు అని, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎండి నజీర్, తోట సందీప్, గొడిసెల మధు, పృథ్వి, ఉపాధ్యాయులు రాజారాం దంపతులు, వివేకానంద స్ఫూర్తి ప్రదాతగా కీర్తించారు.

## బాల్య మిత్రుల అపూర్వ కలయిక

*మల్హార్ రావు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200607 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చిన్ననాడు బాల్య స్నేహితులతో తరగతి గదిలో గడిపిన రోజులను గుర్తు చేసుకుంటూ విద్యార్థినీ విద్యార్థులు ఆనందంగా గడిపారు. అలనాటి ఉపాధ్యాయులు సుందర్, శ్రీనివాస్, రాజు, కనకరాజు, భీమయ్య, మాధవ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# హనుమకొండ బస్టాండ్ లో తగ్గిన ప్రయాణికుల రద్దీ

**జనవరి 12, ప్రభాతవా ర్త బాలసముద్రం :**

హనుమకొండ బస్టాండ్ లో ఆదివారం మధ్యాహ్నం వరకు ప్రయాణికుల రద్దీ కొనసాగింది. మధ్యాహ్నం నుండి ప్రయాణికుల సంఖ్య తగ్గి బస్టాండ్ లో మామూలు వాతావరం కొనసాగుతోంది. ముఖ్యంగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కాలేశ్వరం, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, ఖమ్మం, సూర్యాపేట, కరీంనగర్, వేములవాడ తదితర రూట్లలో మధ్యాహ్నం రెండు గంటల వరకు రద్దీ కొనసాగింది. ఆ తదనంతరం ప్రాణికుల సంఖ్య తగ్గింది. హనుమకొండ నుండి హైదరాబాద్ రూట్ లో ప్రయాణికుల సంఖ్య పూర్తిగా తగ్గి ఒక్కో బస్సు లో పదిమంది ప్రయాణికులు కూడా లేని పరిస్థితి నెలకొంది. ఎక్కువగా హైదరాబాద్ నుండి హనుమకొండ బస్టాండ్ కు వచ్చే వారి సంఖ్య ఆదివారం మధ్యాహ్న వరకు కొనసాగింది, హనుమకొండ బస్టాండ్ లో దిగిన ప్రయాణికులు తిరిగి వారి గమ్యస్థానాలకి బ్రాంచి రూట్లో బస్సులు రెడీగా ఉండటంతో రూట్ క్లియర్ అవడంతో ఆర్టీసీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. హనుమకొండ బస్టాండ్ లో ఆర్టీసీ ముఖ్య అధికారులందరూ సంక్రాంతి పండుగ ప్రయాణికుల రద్దీని గత మూడు రోజుల నుండి బస్టాండ్ లోనే 24 గంటలు శ్రమించి ప్రయాణికులను వారి గమ్యస్థానాలు చేర్చడంలో తీవ్రమైన కృషి చేశారు. ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ మాధవరావు లు హైదరాబాద్ ఉప్పల్ బస్టాండ్ల నుండి హనుమకొండకు వచ్చే ప్రయాణికులకు ప్రతి కనుగుణంగా బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చడంలో తీవ్ర కృషి చేశారు. హనుమకొండ బస్టాండ్ లో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశవరాజు భాను కిరణ్ తో పాటు వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, కండక్టర్లు. డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది తోపాటు బస్టాండ్ స్టేషన్ మాస్టర్ ఏపీ కుమార్ సంక్రాంతి ప్రయాణికుల ను వారి గమ్మయ స్థానాలు చేర్చడానికి తీవ్రమైన కృషి చేశారంటంలో అతిశయోక్తి లేదు. ఏది ఏమైనా తిరిగి గురువారం నుండి ఆదివారం వరకు తిరుగు ప్రయాణం పూర్తిగా రద్దీగా ఉండే అవకాశం ఉంది, దానికి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు ఇప్పటినుంచే ప్లాన్ చేసుకొని రద్దీకి తగినంత సిబ్బందిని బస్సులను రెడీ చేస్తున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. ప్రయాణికులకు సేవ చేయడమే మా కర్తవ్యం అని, ప్రయాణికులు ఆర్టీసీని ఎంత ఆదరిస్తే అంత ముందుకు ఆర్టీసీని తీసుకువెళ్తామని అన్నారు. ఆర్టీసీ అభివృద్ధికి ప్రయాణికులే ముఖ్యమని అన్నారు. వారితో పాటు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకి చేర్చడంలో డ్రైవర్ కండక్టర్లు పాత్ర ఎనలేనిదని వారి కృషిని ప్రశంసించారు. అలాగే తిరుగు ప్రయాణంలో కూడా కండక్టర్లు, డ్రైవర్లు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చి ఆర్టీసీ కు మంచి పేరు తేవాలని అన్నారు.






## శతాధిక స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రయ్య మృతి

**పరకాల జనవరి 12 (ప్రభాత వార్త )**

పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు రేగూరి చంద్రయ్య మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రేగూరి చంద్రయ్య 101 ఏళ్ల వయసులో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రయ్య ఆదివారం సాయంత్రం వెల్లంపల్లి లోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు . స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసి నిజాంపై తిరుగుబాటు చేసి జైలుకు వెళ్లిన చంద్రయ్య మృతిచెందడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామస్తులు చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# యువతకు వివేకానంద ఆదర్శం

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**జనవరి 12, ప్రభాతవార్త బాలసముద్రం :**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ భవిష్యత్‌ను మార్చేది యువతే అన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని శక్తి భారత దేశానికి ఉందని, అది ఈ దేశ యువతే అని అన్నారు. యువత దేశ భక్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రపంచ దేశాలకు భారతదేశ ఔనత్యాన్ని చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, హైందవ ధర్మాన్ని విలువలను వ్యాప్తి చేసిన వారు వివేకానంద అని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు, సౌరం రఘు, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, పబ్భోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, నాయకులు రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, పెద్ది రాజు, రఘు, రమేష్, రాజశేఖర్, పాల్గొన్నారు.




# హసన్ పర్తి లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**హసన్ పర్తి, జనవరి 12, ప్రభాతవార్త.**

హసన్ పర్తి 66వ డివిజన్ హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా హోప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వెలుగందుల ముక్తేశ్వర్ పాల్గొని స్థానిక కార్పొరేటర్ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ తో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద చేసిన గొప్ప పనులను యువత ఆదర్శంగా తీసుకోవాలని వారిని స్ఫూర్తిగా నింపుకొని వారి అడుగుజాడల్లో యువత నడవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం అనంతరం దేశ సేవలో సైనికులు చేస్తున్న పాత్ర ఎంతో గొప్పది అని వారు చేసిన సేవలను స్మరిస్తూ మాజీ సైనికులకు శాలువా మరియు పూల మొక్కలతో వారిని అభినందించడం జరిగింది. అలాగే బాక్సింగ్ పోటీల్లో గెలిచిన విద్యార్థులను, వివిధ పాఠశాలలో వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులను అభినందిస్తూ వారికి పుస్తకాలు పూల మొక్క బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, విగ్రహ దాత స్వర్గీయులు శ్రీ మేచినేని సంపత్ రావు సతీమణి సుజాత, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారేపల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమార్ స్వామి, హోప్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఆలేటి సత్య ప్రకాష్ , నరేందర్ , వెలగందుల భీష్మనాదం, వలస జ్ఞానేశ్వర్, శాంతారామ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, సామాజిక కార్యకర్త శీలం యాదగిరి, మారం తిరుపతి, మేకల హరిశంకర్, దాసరి రాజు, మట్టెడ సుమన్, వేల్పుల మహేందర్, కుంబర్కర్ సాయి, శంకర్, నంద రవితేజ, విద్యార్థులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం

**జనవరి 12, ప్రభాతవార్త బాలసముద్రం :**

స్వామీ వివేకానంద జయంతిని పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్, విశ్వ కళారత్న పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో ఏర్పాటుచేసిన స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాల కార్యక్రమానికి వరంగల్ కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శాంతి కృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవనే పరమాత్ముని సేవగా భావించి నిస్సహాయులకు సహాయాన్ని అందజేయాలని స్వామీ వివేకానంద జాతీయ పురస్కార గ్రహీతలను కోరారు. ఘనమైన భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానందుడని వారి మార్గాన్ని అనుసరించి మానవతా విలువల్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. వ్యవస్థాపక చైర్మన్, పోలోజు రాజకుమార్ మాట్లాడుతూ విభిన్న రంగాలలో, సమాజ సేవలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక తరపున పురస్కారాలను ప్రధానం చేస్తున్నామని, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అతిథుల సమక్షంలో సరస్వతీ మాత ఉపాసకులు డాక్టర్ దైవజ్ఞ శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విభిన్న రంగాలలో విశేష కృషి చేసిన వారికి జాతీయ పురస్కారాలు అందించారు. ఈ సందర్బంగా విశిష్ట అతిథిగా హాజరైన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పనపల్లి భాస్కరాచారి, ప్రఖ్యాత చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మణ బాబు, డాక్టర్ పోలోజు భాస్కరాచార్యులు, అమృత పూడి రేవతి, వివిధ రంగాలలో సామాజిక సేవలు అందిస్తున్న పలువురితో పాటు, పురస్కార గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రబెల్లి గ్రామంలోసిఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**వేలేరు జనవరి 12 ప్రభాతవార్త.**

ఈరోజు ఎర్రబెల్లి గ్రామంలో సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. లబ్ధిదారుల వివరాలు నలివేల చంద్రరావు 15000 , ఎడ్ల లలిత 60000 చెక్కులను మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య ముద్దసాని వరుణ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దసాని వరుణ్, ఆలేరు శ్రవణ్ కుమార్ నలివెల దిలీప్, రేణ ప్రవీణ్, గొర్రె ప్రసాద్, ధోనికల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిలువ నీడ లేదు...గుంట జాగ లేదు...

## ఇందిరమ్మ ఇళ్ల పథకంలోనైనా ఇల్లు వచ్చేనా ?

**ములుగు, జనవరి 12, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో పబ్బతి శివారెడ్డి సులోచన దంపతులకు గుంట జాగలేదు నివసించడానికి ఇల్లు లేకపోవడంతో గత కొన్నేళ్లుగా నాన్న అవసపడుతున్నారు. విధలేని పరిస్థితిలో గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు కీర్తిశేషులు తౌట్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఇంట్లో ఎలాంటి కిరాయి చెల్లించకుండా నివాసం ఉంటున్నారు. సుమారు 10 ఏళ్ల క్రితం గ్రామానికి వలస వచ్చిన పబ్బతి శివారెడ్డి సులోచన దంపతులకు ఒక కూతురు కుమారుడు ఉండగా తన శక్తి మేరకు కుమార్తె వివాహం జరిపించారు. ప్రస్తుతం కుమారుడు తన భార్య సులోచనతో కలిసి గ్రామంలో భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. కొద్ది గొప్ప సంపాదించిన డబ్బులతో ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇల్లు కట్టుకునేందుకు డబ్బులు లేక ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురు చూస్తున్నారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన రజక కులస్తులు కొల్లూరి సదయ్య శంకరమ్మలు కూడా కిరాయి ఇంట్లో ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారు. వావిళ్ళ కుమారస్వామి ఉపేంద్రలు కూడా ఎలాంటి భూమి జాగా లేకుండా చిన్న రేకుల ఇల్లు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొని కూలినాలి చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన గట్టు రాజయ్య భారతమ్మకు ఇద్దరు కుమార్తెలు ఉండగా తనకున్న కొద్దిపాటి భూమిని విక్రయించి కూతుర్ల



పెళ్లిళ్లు జరిపించారు గత కొద్ది సంవత్సరాల క్రితం కురిసిన అతి భారీ వర్షాల కారణంగా ఇల్లు సైతం కూలిపోవడంతో నిరాశ్రయులై వేరే బంధువుల ఇంట్లో ఉంటూ కాలం గడుపుతున్నారు. సదరు కుటుంబ సభ్యులు కూడా ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకువచ్చినందున ఈ పథకంలోనైనా అర్హత కలిగిన పై మూడు కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి గూడు ఏర్పాటు చేస్తారని సదరు కుటుంబ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ములుగు వార్త

## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు, జనవరి 12, ప్రభాతవార్త :** జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకాంక్షించారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే సంక్షేమ పథకాల ఆశ

### ములుగు బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి



**ములుగు, జనవరి 12, ప్రభాతవార్త :** స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాల పేరుతో ఆశ చూపుతోందని ములుగు జడ్పీ మాజీ చైర్ పర్సన్, ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఆరోపించారు మండలంలోని మేడారంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రకటిస్తామన్నారు ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ గా మారాడని విమర్శించారు. జనవరి 26 నుంచి సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు ప్రకటించడం ప్రజల దృష్టిని మరల్చడమేనని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో సర్వేలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ గడిచిన ఏడాది కాలంలోనే లక్ష కోట్ల అప్పు చేసిందన్నారు. నాడు కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు కళ్ల ముందు కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు . రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు .గులాబీ సైనికులు స్థానిక ఎన్నికల్లో కష్టపడి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బడే నాగు జ్యోతి కోరారు. స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీఎంపిక దండుగుల మల్లయ్య, దిడ్డి మోహన్ రావు, రామసాయం శ్రీనివాసరెడ్డి, ముంద్రాతి రాజమోళి కొండూరి నరేష్ జీడి బాబు, గోపన బోయిన కొమరయ్య, పాయం నర్సింగరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, దిడ్డి మోహన్ రావు, కొండూరి నరేష్, మాదారి రామయ్య ,ముంద్రాతి రాజ మొగలి, ఎనగందుల బాపిరెడ్డి ,చిడం బాబురావు ,సిద్దబోయిన శివరాజు ,మేడిశెట్టి నర్సంమ్మయ్య, దానుక నర్సింగరావు, గజ్జల సమ్మయ్య, గోపాల్ రెడ్డి నరేష్ ఎల్లయ్య విక్రమ్ సత్యం సమ్మయ్య ఇరుప విజయ,లక్ష్మీనర్సు, దేవేందర్, రాజేందర్, రోహిత్, శ్రీధర్ ,మహేష్, వెంకటేశ్వర్లు ,కాంతారావు, రమేష్ ,బాబురావు, నర్సింగారావు, భాస్కర్ ,రామ్మూర్తి, లక్ష్మీ సమ్మయ్య ,రాములు, వెంకటేశ్వర్లు ,నవీన్ ,జంపయ్య, మధు ,పుల్లయ్య, రాజు, సాంబశివరావు, అరుణక్క,ఇంద్రారెడ్డి, రజనీకర్ రెడ్డి,వసంతారావు సత్యంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుంటలో బిజెపి ఆధ్వర్యంలో వివేకానందుడు జయంతి ఉత్సవాలు

*ములుగు, జనవరి 12, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో నల్లగుంట గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా నాయకులు భూక్య జవహర్ లాల్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలలోని యువతను మేలుకొలిపిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద స్వామి అని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక బిజెపి నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెపా జిల్లా కార్యాలయంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

**. ములుగు, జనవరి 12, ప్రభాతవార్త :** ఈరోజు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొపెషినల్స్ అసోసియేషన్) ములుగు జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో..... ఘనంగా జాతీయ యువజన దినోత్సవం ( స్వామి వివేకానంద జయంతి) వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా... మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ విచ్చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించి, కిషన్, రాజు సంయుక్తంగా మాట్లాడుతూ.....యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, వివేకానందను ఆదర్శంగా తీసుకొని, అతని బోధనలు అనుసరిస్తూ, సమాజంలో ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగుతూ, అందరం సంఘటితంఖిగా కలిసి ఉండి, ఉన్నతమైన స్థాయిలో ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఎర్ల వెంకన్న ముదిరాజ్, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, కల్లెబోయిన కిరణ్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, చోప్పరి రాజేందర్ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, అరవింద్, రఘు, రాజు, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బూరుగుపేటలో మాజీ సమితి ప్రెసిడెంట్ సూర్యుని బాబన్న స్మారక సంక్రాంతి క్రీడలు

*ములుగు, జనవరి 12, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూరుగుపేట గ్రామంలో ములుగు మాజీ సమితి ప్రెసిడెంట్ సూర్య నేను వెంకటేశ్వరరావు (బాబన్న) స్మారక క్రీడలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్నారు. ములుగు వెంకటాపూర్ మండలాలకు చెందిన కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. కబడ్డీలో 12 టీములు, వాలీబాల్ లో 12 టీములు, క్రీడ పోటీల్లో పాల్గొంటున్నాయి. మొదటి బహుమతిగా రూపాయలు 5016, రెండో బహుమతిగా రూపాయలు 2016, అందించనున్నామని నిర్వాహకులు కోట సంపత్, మంద్రపు సతీష్, అరుణ్, సునీతలు తెలిపారు. శనివారం ప్రారంభమైన ఈ క్రీడా పోటీల్లో మేకల చంద్రమోళి, తాటి కృష్ణ, సామల జయపాల్ రెడ్డి, పోల్సాని భీమ్రావు, కట్టె కోళ్ల, వెంకటేష్, రాజమోళి, సారంగం, కోట నరసింహం, పీడీలు వెంకటేష్, భాస్కర్, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతి గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు ప్రతి ఒక్క క్రీడాకారునికి ఒక కొబ్బరి మొక్క అందజేయనున్నట్లు కోట సంపత్ వివరించారు.



## నల్లగుంట హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ములుగు, జనవరి 12, ప్రభాతవార్త :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము2010 2011 విద్యార్థిని విద్యార్థులచే జడ్పీ హెచ్ఎస్ నల్లగుంట పాఠశాల యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంవత్సరములో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూటి రాజేందర్, తిరుపతి, ప్రశాంత్, రియాజ్, వేణు మరియు గీత, రమ, కావ్య, సింధుజ పాల్గొన్నారు.

# భక్తజనం....మేడారం!!

సమీ పించిన మినిజాతర,
ముందస్తు మొక్కలకోసం ఆరాటం ,
ఆదివారం లక్షకుపైగ భక్తులు,
సౌకర్యాలు లేక భక్తులు అవస్తలు .
నెలే ఉన్నప్పుటికీ పత్తాలేనిపనులు

**తాడ్వాయిప్రభాతవార్త(జనవరి12)** సమ్మక్క సారలమ్మ దేవతలకు ఫిబ్రవరిలో చిన్నపండుగ్గా నిర్వహించే మినిజాతర రానెవచ్చింది.తేదీలను పూజారులు ఆరునెలల ముందుగానె వెల్లడించి నప్పటికి, అధికారుల్లో చలనంలేకుండా పోయింది. ఆరివారం రోజున భక్తలు జాతర ప్రాంతంలో జనసంద్రంగా మారింది. అడుగుతీసి అడుగేద్దామంటె కదల లేనివిధంగా ఉన్నారు. తెలంగాజిల్లాలే కాకుండా చత్తీష్ గడ్, మహరాష్ట్ర, మద్య ప్రదేశ్, ఒరిస్సా, పొరుగుదేశాలకు చెందిన భక్తులు ప్రములు వస్తున్నారు.మహజాతర వలెనెమిని జాతర కూడనలుమూలల వ్యాప్తిం చెందింది. భక్తిపారవశ్యం పెరిగింది. మెడారంలోని విడిదిగృహలు భక్తులతో కి టకి టలా డా ం యి. ఎండోమెంటు అధికారులు, పంచాయితీ అధికారులు తప్పితే ఏశాఖఅదికారులు ఇటువైపుగా కానరాలేదు. తాగునీళ్లకోసం అల్లాడి పోయారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలకు నల్లాఒకటె కావడంతో ఇబ్బందులు పడ్డారు. మహిళలుబట్టలు మార్చుకునేందుకు సౌకర్యంలేక అవస్థలు పడ్డారు.ప్రధాన అర్చీగేటు నుంచిగద్దెల దాకభక్తులు కిక్కిరి పోయారు ఎండోమెంట్ సిబ్బంది ఉండిక్యూలైన్లలో పంపించారు. నల్లాలు సరిపడలేక భక్తులు జంపన్నవాగులో దిగినీళ్లలో మునిగి స్నానాలు చేశారు. గద్దెలనుంచి జంపన్నవాగు దాక వాహనాలు కిటకిటలాడాయి. చిలకలగుట్ట రోడ్డంతా భక్తులవాహనాలతో నిండి పోయింది. నార్లాపురం చింతలక్రాస్ లొసైతం భక్తులు చెట్లకిందనె వంటావార్పు చేశారు. గతంలో రెండు ఆదివారాలు దొంగలభయం వెంటాడింది. భారీమొత్తంలో చోరికిపాల్పడ్డారు. దొంగలబెడదను అరికట్టేందుకు పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు అదివారం ఉదయం నుంచి మద్యహ్నం దాక సివిల్, సిఆర్పీ ఎఫ్ పోలీసులు భద్రతగా ఉంటున్నారు. జంపన్నవాగు నుంచిగద్దేవైపు వచ్చేవాహనాలను నియంత్రించి ఐటిడీఏ క్యాంపుఆఫీసు వెనుకరోడ్డుకు, వాగునుంచి రెడ్డిగూడెం వెల్లేరోడ్డుకు మద్యలో పార్కింగు స్థలాలకు పంపించారు. తాడ్వాయి మీదుగా మేడారం రోడ్డుసౌకర్యం మంచిగానె ఉంది. కాని భక్తుల వాహనాలు బాగారావడం లేదు. పస్రామీదు నుంచేబాగా పోతున్నాయి. వాహనాలు లేనిభక్తులకు తాడ్వాయి నుంచి బస్సునడవడం లేదు. ఈక్రమంలో ప్రవేటు వాహనాలలో వెల్తున్నారు. మినిమేడారానికి నెలముందుగానె బస్సులు వెస్తామని ఆర్టీసీ 2డిపో హన్మకొండ అధికారులు గొప్పలు చెప్పారు. మాటలెపతప్ప చేసింది ఏమిలేదనె ఆరోపనలు వస్తున్నాయి. భస్సులుల వేయక పోవడంతో ప్రయణికులు ఇబ్బంది పడుతున్నారు. చలిబాగా ఉన్నప్పటికి భక్తులు ట్రాక్టర్లు, టాటా మ్యాజికులు, ఆటోలు లారీలు, ప్రవేటుబస్సులలో వచ్చిన భక్తులు రాత్రికావడం మూలంగా మేడారంలో ఉండిమొక్కులు నిలువెత్తు బంగారం తులాభారం తూగి గద్దెలపై మొక్కులను సమర్పించు కుంటున్నారు.

# ఏటూరునాగారం వార్త

## ఆదివాసి గుత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ చేసిన పసర ఎస్ఐ అచ్చు కమలాకర్

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని దేవుని గుట్ట గుత్తి కోయ గిరిజనులకు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ఏ. కమలాకర్ నూతన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్య కలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. గూడెం లోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారితోషకం అందిస్తామని పస్రా ఎస్సై ఏ. కమలాకర్ తెలిపారు

## భద్రత ప్రమాణాలు పాటించాలి

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీసుల అవగాహన కార్యక్రమం



**వాజేడు ప్రభాత వార్త :** రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని ఎస్సై లు రాజ్ కుమార్, కృష్ణ ప్రసాద్ లు అన్నారు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శ. శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం ఏఎస్పీ శ్రీ శివమ్ ఉపాధ్యాయ ఐపీఎస్ పర్యవేక్షణలో, శ్రీ బండారి కుమార్ సీఐ వెంకటాపురం సూచనలు మేరకు ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని వాజేడు ఎస్సై రాజ్ కుమార్ నేతృత్వం లో వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదగొల్లగూడెం లో పేరూరు ఎస్సై జి. కృష్ణ ప్రసాద్ నేతృత్వం లో పేరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో గ్రామస్థులతో రోడ్డు భద్రత అవగాహనా సదస్సు నిర్వహించనైనది. ఈ సందర్భంగా ఎస్సై లు రాజ్ కుమార్, కృష్ణ ప్రసాద్ లు ఆయా గ్రామాల లోని ప్రజలతో మాట్లాడి వారికి రోడ్డు ప్రయాణాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, హెల్మెట్ పెట్టుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్, మరియు ఓవర్ లోడ్ వలన జరిగే ప్రమాదాలగురించి కూలంకుషంగా వివరించడం జరిగింది. అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ, డయల్ 100నెంబర్ ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగినది, మరియు గ్రామస్థులతో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి వాహనాలు నడిపినవారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాహాయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు,ఆదివారం నాడు గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన సిరికొండ కుమార్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి, వారి కుటుంబానికి 3500/ రూపాయలు మరియు 50 కేజీల బియ్యాన్ని అందించి అండగా నిలిచారు. అలాగే వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడు తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, యూత్ నాయకులు పెండెం శ్రీకాంత్, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద ప్రిన్సిపాల్ రేణుక

ప్రభాతవార్త :ఏటూరు నాగారం:

యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక అన్నారు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి"( జాతీయ యువ జన దినోత్సవం ) ఘనంగా నిర్వహించారు డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించగ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక ప్రారంభించి చరిత్ర విభాగాధిపతి వెంక టయ్య ప్రసంగిస్తూ స్వామి వివేకానంద ప్రపంచ మానవాళికి ఆదర్శ ప్రాయుడని, మానవులందరికికీ ఆయన భావాలు శిరోధార్యమని, నేటి యువత ఆయన చూపిన మార్గంలో ప్రయాణించి,పాటిస్తే దేశం తో పాటుగా ప్రపంచమంతా కూడా విజయాలు సాధించడమే కాకుండా ప్రపంచ శాంతిని సాధించగలరని పేర్కొన్నారు. కాబట్టి నేటి యువత ఇది గమనించి గుర్తురగాలని, తెలిపినారు. స్వామి వివేకానందుని జయంతిని జాతీయ యువజన దినోత్సవం గా జరుపు కోవటం చాలా ఆనందకరంగా ఉందని తెలిపినారు. కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా, సంపత్, రమేష్, జీవ వేణి, రాజశేఖర్ మరియు అధ్యాపకేతరులు భాస్కర్, విజయలక్ష్మి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## రాత్రి వేళల్లో గస్తీ , ముమ్మరం

మండల వ్యాప్తంగా గస్తి కాస్తున్న పస్రా పోలీసులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో సంక్రాంతి పండుగ సందర్భం గా కి ఊర్లో ఉన్న వారు వేరే గ్రామాలకు వెళ్ళేవారు తగు జాగ్రత్తలు పాటించాలని, పస్రా పోలీసు వారు తగు సూచనలు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా పెట్రోలింగ్ చేస్తున్నామని, అర్ధరాత్రి పూట గస్తీ కాస్తున్నామని తెలిపారు. ఊరుకు వెళ్లే ముందు పేపర్ పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని ఇంట్లో విలువైన వస్తువులు ఉంటే భద్రపరచుకోవాలని,ఇంటి ఆవరణలో హాల్లో లైట్ వెలిగేలా ఉండాలనిమీ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేయాలని పస్రా ఎస్సై ఏ. కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ఇరుకుతో ప్రయణికులకు ప్రమాదాలు,,!!

తాడ్వాయిప్రభాతవార్త(12 జనవరి)

తాడ్వాయి నుంచి కాటాపురం వేల్లెరోడ్డు ఇరుకుగా ఉండటంతొ ప్రమాదాలు జరుగుతున్నాయి. కాటాపురంనుంచి వస్తున్న భైకు అదుపుతప్పి పడింది. దీనిపైప్రయణిస్తున్న ఇద్దరికి తీవ్రగాయలు అయ్యాయి. కిందపడిలేవలేని విధంగా ఉన్నారు. రోడ్డ వెంబడి వెల్లుతున్న ప్రయణికులు చూసి సంబందిత తోటిఉద్యోగులకు తెలిపినట్లు తెలసింది. ఈక్రమంలో రోడ్డు ప్రమాదంలొ గాయపడిన ఆఇద్దరిని తాడ్వాయిలోని ఆసుపత్రికి తీసుకేళ్లారు. ఆదివారం ఉదయమే కావడంతొ ఆసుపత్రిలొ పెద్దవాళ్లు లేకతాత్కాలిక చికిత్స చేశారు. ప్రవేటువాహనంలొ పస్రాకు తరలించారు. అంబులెన్స్ లొములుగుకు తరలించారు మహిళతలకు తీవ్రగాయాలు తగిలాయి. మగవ్యక్తికి చేతులకు గాయమైంది. రెండురోజుల కిందట గుట్టమూల వద్దలారీ బోలోర డికొనగ ఎవరికి ప్రమాదం కాలేదు. రోడ్డు ఉండటంతొ మూలమలుపు వద్దవాహనాలు డికొనుటుంన్నాయి. మినిజాతర వస్తుంది. వాహనాలు రెండువరుసలలో రవాణా అవుతుంటాయి. కాటాపురం నుంచీతాడ్వాయి మీదుగా భద్రాద్రి కొత్తగూడైం వైపునుంచి పాల్వంచ, మణుగూరు, భద్రాచలం, పినపాక, బయ్యా రం కరకగూడెం, ఏరియాల నుంచి వాహనాలరవాణా 24 గంటలపాటు నడుస్తున్నాయి. హైవేరోడ్డువలెనె రస్తాబాగా ఉంటుంది. రోడ్డువెడల్పు లేకపోవడంతొ ఈప్రమాదాలు జరుగుతున్నాయి. సంబందిత అధికారులు పట్టించుకోని రోడ్డువెడల్పు చేయాలని ప్రయణికులు కోరుతున్నారు. మండలంలోని ఇమ్మడిగూడెం నుంచి తాడ్వాయి దాకరోడ్డు ఇరుకుగా ఉంది. గడచిన5 ఏండ్లకిందట రోడ్డువెడల్పుకు నిధులను మంజూరిచేయగ, అటవీశాఖ అభ్యంతరం తెలిపింది.ఈక్రమంలొ పనులు నిలిచి పోయాయి.



# పల్లెల్లో సంక్రాంతి సందడి

దుకాణాల వద్ద హడావిడి

జోరుగా పతంగులు, రంగుల విక్రయాలు

( పరకాల ప్రభాత వార్త )

సంక్రాంతి పండుగ అంటేనే సంబురాలు ప్రతీక. సంక్రాంతి పండుగ అనగానే ముందుగా గుర్తుకొచ్చేవి ముంగిట్లో రంగురంగుల ముగ్గులు, గాలిపటాలు, పిండి వంటకాలు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పేరుతో ఈ పండుగను మూడు రోజుల పాటు ప్రజలందరూ సంతోషంగా జరుపుకుంటారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారు తమ సొంత గ్రామాలకు చేరుకుని, తమ బంధువులను పిలిపించుకుని కన్నుల పండుగగా జరుపుకుంటారు. ఆడపడుచులు, మహిళలు ముంగిట్లో రంగురంగుల ముగ్గులు వేసి సుందరంగా అలంకరిస్తారు. పండుగ జరిగిన నాలుగు రోజుల పాటు ముంగిట్లో రంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకుంటారు. ప్రతి ఇంట్లో రకరకాల తీపి వంటకాలు చేసి పండుగను కనుల పండగగా జరుపుకుంటారు. సంక్రాంతి వచ్చిందంటే చాలు పట్టణాల్లో, పల్లెల్లో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరు గాలిపటాలు ఎగురవేస్తారు. ప్రస్తుతం గ్రామాల్లో, పట్టణంలో పండుగ సందడి మొదలైంది. పండుగ కోసం కావాల్సిన సామాగ్రి కొనడానికి ప్రజలు ముందస్తుగానే మార్కెట్లోకి రావడంతో పరకాల మార్కెట్ లో సందడి నెలకొంది. చిన్నారులు, యువకులకు గాలిపటాలు, ముగ్గులు వేయడానికి రంగులు, ఇతర వస్తువులు అందుబాటులో ఉండటంతో కొనుగోలు జోరందుకున్నాయి.

**జోరుగా గాలిపటాల గిరాకీ**

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు చిన్నాపెద్దా అందరూ కలిసి గాలిపటాలను ఎగరవేస్తారు. రకరకాల గాలిపటాలను కొనుగోలు చేసి సంక్రాంతి సెలవులు ఉన్నన్ని రోజులు ఎగురవేస్తూ ఆనందంగా గడుపుతారు. పరకాలలో చాలామంది వ్యాపారులు గాలిపటాల షాపులను ఏర్పాటు చేశారు. పట్టణంలో గాలిపటాలు లభించడంతో పొరుగు గ్రామాల వారు కూడా ఇక్కడే గాలిపటాలను కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలను ఆకట్టుకునేందుకు గాలిపటాలను ప్రత్యేక ఆకర్షణగా పెట్టారు. దీనితో గాలిపటాల గిరాకీ జోరందుకుంది. ఈ గాలిపటాలు మార్కెట్ లో రూ.10నుండి రూ.200 వరకు లభిస్తున్నాయి.

**రంగురంగుల ముగ్గులు**

సంక్రాంతి పండుగ వచ్చింది అంటే ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు కనిపిస్తాయి. మహిళలు తమ ఇంటి ముందు పండుగ మూడు రోజులు ఏ ముగ్గు వేయాలని ముందుగానే నిర్ణయించుకుని ఒకరితోనొకరు పోటీ పడి ముగ్గులు వేస్తారు. చాలామంది వ్యాపారులు రకరకాల రంగులను తీసుకువచ్చి పొట్లాలు కట్టి వ్యాపారం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సమయంలో చాలామంది రంగులు కొనడంతో రంగులకు భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో ఈ రంగుల ప్యాకెట్లను ప్రజలు ఎగబడి కొంటున్నారు. ఈ రంగుల ప్యాకెట్లు రూ.పది నుంచి రూ.50 వరకు లభిస్తున్నాయి.

**జనాలతో కిటకిటలాడుతున్న కిరాణా షాపులు**

సంక్రాంతి పండుగ సమయంలో ముఖ్యంగా వివిధ రకాల పిండి వంటలు చేసి పండుగను సంబరంగా జరుపుకుంటారు. పండుగ సమయం దగ్గర పడుతుండడంతో ప్రజలు తమకు కావాల్సిన వస్తువులు కొనడానికి కిరాణా షాపుల వద్ద బారులు తీరుతున్నారు. గతంతో పోలిస్తే నిత్యావసర సరుకులు ధరలు భారీగా పెరిగాయి. అయినా కూడా ప్రజలు పండుగలు జరుపుకునేందుకు వస్తువులను తప్పనిసరిగా కొనుగోలు చేస్తున్నారు. దీనితో కిరాణా షాపులన్నీ కిటకిటలాడుతున్నాయి.

## సాంప్రదాయ హరివిల్లు లీలావతి ట్రస్ట్ కార్యక్రమాలు

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త

సాంప్రదాయ హరివిల్లు లీలావతి ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం గోకా లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై పల్లె వాతావరణంలో ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్లు, భోగి మంటలు, రంగవల్లులు, కళాకారుల ఆటపాటలు కోలాటాలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వం నుండి తెలంగాణ ప్రాంతంలో జనవరి మాసంలో పంటలన్నీ చేతికి రావడం ధాన్యం పాటు డబ్బు చేతికి అందుతుందని ఈ సందర్భంగా సంక్రాంతి వేల ఆనందంగా పండగ జరుపుకుంటారని ఇండ్ల నిండా ముగ్గులు వేసుకొని బంధు మిత్రులతో పశుపక్షాయులతో ఆనందంగా గడిపే వాళ్లని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. తల్లి ప్రేమ గొప్పతనాన్ని ప్రజలతో పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి బహుమతి గుంటి విజయలక్ష్మి పొందగా రూ.10116, ద్వితీయ బహుమతి పొన్నం స్రవంతి పోశాల రాధికలకు రూ.5166, తృతీయ బహుమతి గెలుపొందిన ముగ్గురికి రూ.3116లతో పాటు 20మందికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జబర్దస్త్ ఫేమ్ వర్ష, సురేష్, అమ్మపాట గాయకురాలు జాహ్నవి, జోర్దార్ రాములు, జైలర్ లక్ష్మి శృతి, మాజీ జడ్పిటిసి పెండెం రాజేశ్వరి, మాజీ సర్పంచ్లు చిలువేరు రజినిభారతి, నల్లా భారతి, కౌన్సిలర్లు వేముల సాంబయ్య, ఎలకంటి విజయ్‌కుమార్, ఒర్సు అంజలి, దార్ల రమాదేవి, రాయిడి కీర్తిరెడ్డి, జుర్రు రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సందీప్, గోక రామస్వామి, నిర్వాహకులు గోక వినోద్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజాప్రభుత్వం: ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, జనవరి 12, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టబోయిన రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు దొంతి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుపరిపాలన, ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలను అందించి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఇది గమనించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తమ బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీపతి సుమన్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్ పాల్గొన్నారు.



## కరాటేడు అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా బండి ప్రవీణ్‌కుమార్

నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన బండి ప్రవీణ్‌కుమార్‌ను స్పోర్ట్స్ కరాటేడు అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు హైదరాబాద్‌లోని గాంధీభవన్లో తెలంగాణ స్పోర్ట్స్ కరాటేడు అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిన టైగర్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిసయి చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని అలాంటి వారిని సన్మార్గంలో నడపించాలంటే కరాటే లాంటి కల ఎంతో అవసరం అని అలాగే బాలికలకు ఈ విద్య నేర్చుకోవడం చాల ముఖ్యమని కరాటే నేర్చుకోవడం వలన మానసిక శారీరకంగా ఆరోగ్యంగా ఉండటంతో పాటు మంచి క్రమశిక్షణ అలవడుతుందని జిల్లాలో కరాటే కల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని నా నియామకంలో సహకారం అందించిన జిల్లా జనరల్ సెక్రెటరీ రచ్చ శ్రీనుబాబుకు కోశాధికారి ఊరకొండ చంద్రశేఖర్‌కు 13 మండలాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులందరికి ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి సహకారంతో జిల్లాలో కరాటేను ముందుకు తీసుకెళ్లానని అన్నారు. ప్రవీణ్‌కుమార్ నియమకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.

శాయంపేట, జనవరి 12,ప్రభాతవార్త:


అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం శాయంపేట మండలంలోని గోవిందాపూర్



గ్రామంలో మంచి నీటి బావికి రూ.2.20 లక్షల వ్యయంతో నీటి మోటార్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అనంతరం మండలంలోని రైతు వేదికలో పలు గ్రామాలకు చెందిన 24 మంది లబ్దిదారులకు రూ.7,03,500 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు" సిఎం " సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపీడీవో ఫణి చంద్ర, చిందం రవి, దుబాసి కిష్టమూర్తి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, రఘుపతి రెడ్డి, బాసాని చంద్రప్రకాష్, వరదరాజులు పాల్గొన్నారు.

## దండేపల్లి లో మహాత్మా గాంధీకి ఘోర అవమానం. .

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల పరిధిలోని దండేపల్లి గ్రామంలో శనివారం రోజున మహాత్మా గాంధీ విగ్రహాన్నీ గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లో వెళితే దండేపల్లిలో మహాత్మా గాంధీ విగ్రహాన్నీ చేతి మడికట్టును గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన గ్రామస్తులకు కలత చిందిస్తుంది కొన్ని ఏళ్ల నుండి మహాత్మా గాంధీ విగ్రహానికి పలువురు జయంతి వర్ధంతి ఉత్సవాలు జరుపుకుంటున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇలా చేయడం బాధాకరమని గ్రామస్తులు తెలియజేశారు తొలగించిన వారిని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునర్వృత్తం కాకూడదని ఈ సందర్భంగా గ్రామస్తులు మీడియాతో వివరించారు.

## వర్గీకరణ అమలు కై మాదిగలంతా ఏకంకండి

### మాదిగ లందరు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్...

### తాడోపేడో తేల్చుకుందాం రండి...

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈరా రమేష్ మాది

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండలం చింతలపల్లి గ్రామంలో డప్పుల మోత తో వాడవాడ తిరుగుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే వేల గొంతులు లక్ష డప్పులతో కదలి రావాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఈర రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ



శాఖ అధ్యక్షులు బొంకూరి సదానందం ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ తీసిన మాదిగ కళాకారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగల యొక్క చిరకాల కోరిక వర్గీకరణ దేశ ఉన్నత న్యాయస్థానము సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో వేసిన కమిటీ దేశవ్యాప్తంగా ఉన్నటువంటి వర్గీకరణను నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని ఈనెల హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పుల మహాసభకు ప్రతి గ్రామం నుండి 30 మందికి తగ్గకుండా స్వచ్ఛందంగా డప్పు పట్టుకొని సభను విజయవంతం చేయాలనివారు కోరారు ఫిబ్రవరి 7న ఎస్సీలను ఏ బి సి డి లు గా అమలు చేయాలని డిమాండ్ చేశారు మాదిగ కళామండలి గ్రామ కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా బోన్కూరి ఐలయ్య గౌరవ అధ్యక్షులుగా బొంకూరి కొమురయ్య అద్దూరి కొమురయ్య బొంకూరి సుధాకర్ ఉపాధ్యక్షులుగా అద్దూరి రమేష్ ప్రధాన కార్యదర్శిగా చిలుముల నరేష్ సహాయ కార్యదర్శిగా చుంచు ప్రవీణ్. కోశాధికారిగా చిలుముల రమేష్ క్యాషియర్ గా ప్రశాంత్ కార్యవర్గ సభ్యులుగా బొంకూరి రమేష్ మైస శ్రీనివాస్ అద్దూరి సుధాకర్ మైస పవన్ చిలుముల వినోద్ బొంకురి ఎల్లయ్య అద్దూరి నవీన్ మైస శ్రీకాంత్ బొంకురి అనిల్ బొంకురి ఆనంద్ అద్దూరి శ్రీకాంత్ బొంకురి అరుణ్ బొంకురి పెద్ద ఐలయ్య లను ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డబ్బు కళాకారులు మాదిగ కులస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వివేకానందుడి జయంతి

భీమదేవరపల్లి జనవరి 12 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో వివేకానందుడు జయంతి బిజెపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించి భారత దేశ యువజనలకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని ఆధ్యాత్మికతను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి అని హిందూ వేదాంత జ్ఞాన జ్యోతి వెలిగించిన, హైందవ జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన భరతమాత ఆభరణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు దొంగల కొమురయ్య జిల్లా మోర్చా నాయకులు మూల రాము గౌడ్ మహిళా మోర్చా నాయకురాలు అంబీర్ కవిత తీగల రాజు దొంగల వేణు దొంగల రాణా ప్రతాప్ పోడేటి బిక్షపతి బయలు సదానందం గద్ద రాజేందర్ ప్రదీప్ రెడ్డి మల్లారెడ్డి వికాస్ నవీన్ అలుగు భాస్కర్ జ్ఞానేశ్వర్ తదితరబిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



## పండగకి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్త

### పండుగ సందర్భంగా ఇంతేజార్ గంజ్ సి ఐ షుకూర్ సూచనలు

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా వేరే వాళ్లకు వెళ్లి ప్రజలకు వరంగల్ పట్టణ ప్రజలకు ఇంతేజార్ గంజి పోలీస్ వారి సూచనలు. ఊరుకు వెళ్లే ముందు పేపర్ వాళ్ళని, పాల ప్యాకెట్ వేసే వాళ్ళని మీరు వచ్చేవరకు ఇంటికి రావద్దని చెప్పండి ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టండి వీలైనంత వరకు ఇంటి చుట్టూరా సి సి కెమెరాలు పెట్టుకోగలరు మీ దిది కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి మీ ఇంటి మెయిన్ డోర్ తాళం వేసినపుడు తాళం కనపడకుండా డోర్ కర్టెన్



వేయగలరు మీరు ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి పక్కన గల వారిని ప్రతిరోజు మీ డోర్ యొక్క తాళము చెక్ చేయమని చెప్పగలరు. ఇంటి ఆవరణలో/హాల్లో లైట్ వెలిగేలా చూడండి మీ ఇంట్లో పని చేసే పని వాళ్ళని ప్రతిరోజు ఇంటి ముందర శుభ్రం చేసి ముగ్గులు వేయమని చెప్పగలరు మీ ఇంటి పక్కన ఉన్న వారిని ప్రతిరోజు మీ ఇంటిపై నిఘా వేసి ఉంచమని చెప్పగలరు మీరు పండగ కోసం ఇల్లు వదిలి వేరే వాళ్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు.

## క్రీడలో నైపుణ్యాన్ని పెంచుకోవాలి:

### అజీజ్ ఖాన్

భీమదేవరపల్లి జనవరి 12 ప్రభాతవార్త:

ప్రతి క్రీడాకారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాష్ట్రస్థాయిలో రాణించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీ జ్ ఖాన్ అన్నారు. ఆదివారం రోజున భీమదేవరపల్లి జూనియర్ కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అజీజ్ ఖాన్



గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేసిన అనంతరంవారు మాట్లాడుతూ మండల స్థాయిలో నైపుణ్యం కనబడుతున్న క్రీడాకారుడు జిల్లా క్యాంపులో కోచింగ్ తీసుకుని నైపుణ్యాన్ని పెంచుకొని జిల్లా స్థాయిలో ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి అబ్దుల్ ఖాన్ ఏఎస్ఐ సంపత్ మండల కమిటీ అసోసియేషన్ సెక్రటరీ సునీల్ తదితర క్రీడాకారులు మండల సీనియర్ కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## జాతరలో అప్రమత్తంగా ఉండండి

### వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పులిగిల్ల రవీందర్

### విధుల్లో చేరిన పోలీస్ సిబ్బందితో సమావేశం

ఐనవోలు,ప్రభాతవార్త

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు(జాతర)లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పోలీసులు అప్ర మత్తంగా ఉండాలని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పులిగిల్ల రవీందర్ సూచించారు.వరంగల్ కమిషనర్ అం బర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో జాత రలో భాగంగా విధుల్లో చేరిన పోలీ స్ సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జాతరలో తీసుకోవాల్సి న తగు జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు.కార్యక్ర మంలో మామునూర్ ఏసిపి తిరు పతి,పర్వతగిరి సీఐ రాజగోపాల్, మామునూర్, ఏనుమాముల,గీసు కొండ,దుగ్గొండి,వరకాలతో పాటు సిఐలు, స్థానిక ఎస్సైలు పస్తం శ్రీనివా స్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉ న్నారు.






## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

జనవరి 12, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :



భోగి, మకర సంక్రాంతి ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లా ప్రజలను కోరారు. భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవాలని సంక్రాంతి సందర్భంగా జిల్లా ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి మార్నేని పరామర్శ

ఐనవోలు,ప్రభాతవార్త

మండలంలోని కక్కిరాలపల్లి గ్రామా నికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆకుతోట యాకయ్య తండ్రి ఆకు తోట బుచ్చయ్య అనారోగ్యంతో మృతి



చెందారు.విషయం తెలుసు కున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీం దర్ రావు సంఘటన స్థలానికి చేరు కొని మృతుడి పార్థివ దేహానికి పూ లమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యు లను పరామర్శించి ఓదార్చారు.ప రామర్శలో కాంగ్రెస్ నాయకులు మునిగాల సమ్మయ్య,మాజీ సర్పం చ్ కంజర్ల రమేష్,మాజీ ఉప సర్పం చ్ బొల్లం ప్రకాష్,పడిదల సమ్మా రా వు,గూబ అరుణ్ తదితరులు ఉ న్నారు

## వీరభద్రుడికి లక్ష బిల్వార్చన

భీమదేవరపల్లి జనవరి 12 ప్రభాతవార్త:

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుడి కి లక్ష బిల్వార్చన అర్చకులు నిర్వహించారు. ఆదివారం రోజున సంక్రాంతి పర్వదినాన వీరభద్రుడిబ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం గణపతి పూజ పుణ్యాహవాచనము నిత్య వాసన నిత్య హోమములు హారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం మంటపు పూజ



వ ం ప ే న ్ య ్ య ం మహాలింగార్చన జ్యోతి లింగార్చన లక్ష బిల్వపత్రములు చేత పూర్వారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ వేద మంత్రముల చేతఅర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు ముఖ్య అర్చకులు అర్చకులు ఉత్సవా కమిటీ చైర్మన్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి వేడుకలు

**జనగామ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ శాఖ ఆధ్వర్యంలో 162వ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా




నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్ తోటహృతిక్ మాట్లాడుతూ స్వామివివేకానందుని నేటియువత అంతా ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో నడవాలని అన్నారు. స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు భారతదేశ ఖ్యాతిని విస్తరించిన మహానుభావుడని, ఆయన అడుగుజాడల్లో మన యువత నడిచి మనదేశాన్ని కులమత బేధాలతో విచ్ఛిన్నం కాకుండా కాపాడుకోవాలని అన్నారు. వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా అందరం సమాజసేవ చేయాలన్నారు. ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని మనమంతా కూడా దేశ సంరక్షణకోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి కార్తీక్, నితీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, ఉమర్, సాయి, రాజు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్టన్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జనగామ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త :**

ప్రెస్టన్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం జనగామ పట్టణంలోని సూర్యాపేట రోడ్డులోగల తులిప్‌గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలకు చెందిన 1994-95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులంతా పూర్వ విద్యార్థులందరి



ఆత్మీయ పలకరింపుల నడుమ నాటిమధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోటచేరి నాటి జ్ఞాపకాలతో ఆనందంగా గడిపారు. చిన్ననాటి నాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులులేవు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులైన పాఠశాల పూర్వ హెచ్ఎం కెఎం.జాన్, ఉపాధ్యాయులు మూర్తి, వెంకటాచారి, రాజరత్నం, రాణి, విజయలత, సుగుణ, జయశీల, లక్ష్మీనారాయణ, నాథన్, నారాయణరెడ్డిలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్, భాస్కర్, రత్నం, శ్రీలత, రజని, స్వర్ణ పాల్గొన్నారు.

# స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి

## - ప్రమాదాలను నివారించండి

## - ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్

**చిల్పూర్, జనవరి 12 ప్రభాతవార్త :**

పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లలపట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎంతపనిలో ఉన్నాసరే పిల్లలపై ఒకన్నేసి ఉంచాలని చిల్పూర్ ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ పేర్కొన్నారు. పిల్లలపట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారినపడే అవకాశం ఉందన్నారు. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని, ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగావెళ్లలన్నారు. మైనర్‌లను బైక్ నడపమని తల్లిదండ్రులు చెప్పొద్దని, పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొబైల్‌ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడంవల్ల అనర్థాలకు దారితీస్తుంది అన్నారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకుండా చూడాలని ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలన్నారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఖాళీగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తిగల అంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలన్నారు. తల్లిదండ్రులు తమపిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నరు. అత్యవసర అవసరం ఐతే 100కూ డయల్ చేయాలని పేర్కొన్నారు. ఎలాంటి కొత్త నెంబర్ నుంచి ఫోన్స్‌వస్తే లిఫ్ట్ చేయవద్దు, ఓటీపిలు చేపవద్దు అని పేర్కొన్నారు. అలంటి కాల్స్ వస్తే 1930కి కాల్ చేయాలని పేర్కొన్నారు. అలాగే మండల ప్రజలు కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో సంక్రాంతి జరుపుకోవాలని ఎస్ఐ నవీన్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.




# ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**తరిగొప్పుల, జనవరి 12 ప్రభాతవార్త :**

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ లోకసభ సభ్యురాలు ప్రియాంకగాంధీ 53వ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను మండల



అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన కేక్‌కోసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ భారతమాజీ ప్రధానిరాజీవ్ గాంధీ సోనియాగాంధీల కుమార్తె, రాహుల్ గాంధీ సోదరి, పేదలపెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియాంక గాంధీ దేశానికి అందిస్తున్న సేవలను అభినందిస్తూ, ఇటువంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పింగిలి ఇంద్రారెడ్డి, ఎర్రవెల్లి పోచయ్య, మచ్చ నిత్యానందం, సుంకరి యాదగిరి, పండుగ కనకయ్య,బృంగి శివకుమార్, ఏడెల్లి శ్రావణ్, లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి, బాషా, దామెర మైఖేల్,లూక, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ పీఎంపీ మండల నూతన అధ్యక్షుడికి ఘనసన్మానం

**బచ్చన్నపేట, జనవరి 12 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండల ఆర్.ఎం.పి పి.ఎం.పి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బండారి ఆంజనేయులును పడమటి కేశవపురం గ్రామప్రజలు, నాయకులు ,సామాజిక వేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ ఆధ్వర్యంలో ఆదివారం శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పడమటికేశవపూర్ గ్రామంలో ప్రజలకు వైద్యసేవలు అందిస్తూ, నిత్యం అందుబాటులో ఉంటున్న బండారి ఆంజనేయులుకు మండలఅధ్యక్షుడిగా ఎన్నికవ్వడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. వారి సేవలు ప్రజలకు ఇంకాఎంతో అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో నిమ్మ సంజీవరెడ్డి, జంగిటి ప్రభాకర్, చల్లసంతోష్ రెడ్డి, డాక్టర్ మహాదేవ్, ఎర్రోళ్ల నరసింహయాదవ్ ,ఎర్రోళ్ల రాజు, వనం సదానందం, నరసింహులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**తరిగొప్పుల, జనవరి 12 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని స్థానికప్రభుత్వ పాఠశాలలో 2005-06వ సంవత్సరంలో పదవతరగతి పూర్తిచేసుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం




ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన విద్యార్థులందరూ 20సంవత్సరాల తర్వాత కలిసినందుకుగాను ఆనాటి మధురస్మృతులను, వారిప్రస్తుత స్థితిగతులు తెలుపుతూ, మిత్రులతో కలిసి ఆనందంగా గడిపారు. నాడు విద్యనేర్పిన గురువులను పూలమాలలు శాలువాలతో సత్కరించి, ఒకరికొకరు జ్ఞాపికలను అందజేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబయ్య, శ్రీనివాస్, గ్రేసి, చంద్రశేఖర్,రవీందర్, చారి, రాజకొమురయ్య, పూర్వ విద్యార్థులు సాంబారి నాగార్జున్, జల్లిప్రశాంత్, పిట్టలవెంకటేష్, బూస శేఖర్, కాగిత సంజయ్, రాజలింగం, చెవిటి అర్జున్, నాగరాజు, తిరుపతి, జిడిగం శ్వేత, జల్లి ప్రియాంక, అంకం అనిత, కల్యాణి, యాటెల్లి సోని తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందకు ఘననివాళులు

**తరిగొప్పుల, జనవరి 12 ప్రభాతవార్త :**

యువతకు మార్గదర్శి భారతీయ ఆధ్యాత్మిక మహర్షి స్వామివివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలో యువకులు ఆయన



చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతజాతిని మేల్కొల్పిన వైతాళికులు, హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు, కాయం నిండా దేశభక్తిని నింపుకొని, కార్యాచరణయే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి, దేశమే దేహంగా జీవించిన మహర్షి, తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి, యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానంద అని విద్యార్థులు,యువత స్వామి వివేకానందుని బోధనలను ఆదర్శంగా తీసుకొని అతని స్ఫూర్తితో తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తీగల వినేశ్, చిట్టిమెల్లి హరీష్, లక్ష్మణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**నెక్కొండ, జనవరి 12, ప్రభాతవార్త**

పురుగుల మందు తాగి వ్యక్తి మృతిచెందిన సంఘటన నెక్కొండ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. నెక్కొండ ఎస్ఐ ఎం.మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం పోరాండ్ల రాజు(37) అనే వ్యక్తి అప్పుల బాద తాళలేక, తన కూతురు అనారోగ్య పరిస్థితుల్లో ఉండగా అప్పులు చేసి వైద్యం చేయించినా కూడా ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి మృతిచెందినట్లు మృతురాలి భార్య పోరాండ్ల సుమలత పోలీసుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీకిషన్‌రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిలాన అధ్యక్షులు గంట రవికుమార్ సూచనలతో నర్సంపేట పట్టణంలో స్వామివివేకనందుని జయంతి పురస్కరించుకొని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో స్వామివివేకనందుని చిత్రపటానికి ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో స్వామి వివేకనంద విగ్రహం లేకపోవడం శోచనీయమన్నారు. అనంతరం స్వామివివేకనంద విగ్రహం ఏర్పాటుకై వరంగల్ రోడ్ జంక్షన్‌లో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం అంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధకృష్ణ, కౌన్సిలర్ గోల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

యువత స్వామివివేకనందను ఆదర్శంగా తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ మండల గౌరవ అధ్యక్షులు కొలగాని రవి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం స్వామివేకనంద విగ్రహానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రధాత దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామివేకనంద అన్నారు. ఈ కార్యక్రమంలో లాండె బాబురావు, బొటికె సుదర్శన్, తప్పెట్ల సురేష్, సాంబాచారి, కృష్ణాకర్, జన్ను నర్సయ్య, రాజబాబు, కనుకంట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామివివేకనంద స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని కోరుతూ వివేకనంద జయంతి వేడుకలు ఆదివారం భారతీయ జనతా పార్టీతో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహానుభావుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, బిజెపి జిల్లా కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్, గుడిపూడి రాదకృష్ణ, పార్లమెంట్ కో కన్వీనర్ జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వివేకనందుని మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని భారతదేశం గర్వపడే గొప్ప తత్వవేత్త ఆధ్యాత్మిక నాయకుడు ప్రశ్నించే స్వభావం జ్ఞానం తెలుసుకోవాలనే ఆసక్తి ఆయనను ప్రత్యేక వ్యక్తిగా తీర్చిదిద్దాయని వారు గుర్తు చేశారు. స్వామికి యువతే దేశ భవిష్యత్ అని నమ్మకంతో యువతను ప్రేరేపించారన్నారు. వివేకనందుని జీవితంలో పాటించిన ఆదర్శాలు ఉపదేశాలు నేటికి కోట్లాది మందికి మార్గదర్శకాలుగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్, పరికి నవీన్, రాజేష్, విజ్ఞేష్‌గౌడ్, చిరంజీవి, నరేష్, తిరుపతి, శ్రీకాంత్‌తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,**

## వైభవంగా ఆలయ ఆవిర్భావ వేడుకలు

**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో దేవాలయ ఆవిర్భావ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి



ఆలయం ఏర్పడి 9 సంవత్సరాలు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి సముద్రాల సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దొంత హైమావతి వెంకటేశ్వర్లు దంపతుల సమక్షంలో స్వామివారి కళ్యాణ వేడుకలు నిర్వహించారు. సాంప్రదాయ బద్దంగా కళ్యాణ వేడుకలతో పాటు ఆవిర్భావ వేడుకలు సైతం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి ప్రధాత దొడ్డ మోహన్‌రావు ప్రోత్సాహంతోనే ఆలయం నిర్మించబడిందని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మోహన్‌రావు సహకారంతోనే జాతరను విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ రణదీప్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్ చీకటి వెంకన్న మాజీ ఉపసర్పంచ్ మల్లం సాగర్, చీకటి పెద్ద రాజు, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

## పాఖాలకు గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత బిఆర్‌ఎస్‌దే

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**ఖానాపురం, జనవరి 12, ప్రభాతవార్త**

పాఖాల ఆయకట్టు రైతుల ఎన్నో సంవత్సరాల కళ పాఖాలకు గోదావరి జలాలు రావడం ఆ కళను నెరవేర్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదే అని ఆయ కట్టు రైతుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు పంటలకు నీళ్లందించాలనే ఉద్దేశంతోనే మహాసంకల్పంగా భావించి రైతుల కళను నెరవేర్చారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. దుబ్బవాగు వద్ద గోదావరి జలాలకు పాఖాల కట్టమైసమ్మకు ఆదివారం పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ రైతులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఖాల ఆయకట్టు రైతుల యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండో పంటకు గ్యారంటీగా సకాలంలో గోదావరి జలాలు అందించే మహాసంకల్పంలో భాగంగా గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేసిఆర్ నాయకత్వంలో హరీష్‌రావు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న సందర్భంగా పాకాల, రంగయ్య, చెరువు ప్రాజెక్టులకు గోదావరి జలాల తరళింపు ప్రక్రియను ప్రారంభించి పూర్తి కూడా చేసి నీటి విడుదల చేసి ఒక్క ఎకరం కూడా నీరందించిన ఘనత బిఆర్‌ఎస్ పార్టీకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మండల పార్టీ అద్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్‌తో పాటు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలతో పాటు ముఖ్య నాయకులు, బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు



ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన వజ్జంతి రాజు, ఇటీవలే అకాల మరణం చెందారు. ఈ మేరకు అతని పదో తరగతి పూర్వ విద్యార్థులంతా రాజు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహాయంగా వారంతా మిత్రుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్, వజ్జంతి నాగరాజు, మండల విక్రమ్, గొట్టె రాజేందర్, ఆకుల నాగరాజు తదితరులు ఉన్నారు.

## వైభవంగా వివేకనందుని జయంతి వేడుకలు

**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో స్వామివివేకనందుడి జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని బస్టాండ్ చెంతనే ఉన్నటువంటి వివేకనందుడి విగ్రహం వద్ద వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణి చేపట్టారు. ముందుగా వివేకనందుడికి పూల మాల వేశారు. ఇందులో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తూటి శ్రీనివాస్, కోశాధికారి నూనె సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్, కార్యదర్శులు ననుమాస కర్ణాకర్, సంకటి రాజేంద్రప్రసాద్ దొంతి సంతోష్, తాళ్లపల్లి రమేష్, బొనగాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు మోతె ఇంద్రసేనారెడ్డి, ఈగ సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే వివేకనందుడి విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. దేశ సమైఖ్యత యువతకు వివేకనందుడు చూపిన అంశాలపై వారు ఇందులో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మాజీ ఎంపిటిసి దోని కమ లమ్మ, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, బాల్నె వెంకన్న, గొడిశాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



అలాగే చెన్నారావుపేట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వివేకనందుడికి పుష్పాంజలి ఘటించారు. ఇందులో ఆటో యూనియన్ కోశాధికారి ఉప్పుల రాజు, దిండి రంజిత్, ననుమాస కుమారస్వామి, నాంపెల్లి సంపత్, చాపర్తి రాజు, కుండె నరేష్, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని ఇటుకాలపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-2008వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం వారు చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అక్బర్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, రాజు, రాజ్పాల్, పలువురు విద్యార్థులు రంగు రాంబాబు, బుర్ర శ్రావణ్, అనుముల చిరంజీవి, సింగిరెడ్డి రమేష్, దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.



# యువత సన్మార్గంలో పయనించాలి

## కలెక్టరేట్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ తరపున జాతీయ యువజన ఉత్సవాన్ని కలెక్టరేట్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. డి వై స్ ఓ వివేకానందుని చిత్రపటానికి పులమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగముగా డి వై స్ ఓ మాట్లాడుతూ.. యువత సన్మార్గం వైపు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీంద్ర చారీ, తైక్వాండో అసోసియేషన్ దిలీప్, శ్రీకాంత్, వాలీబాల్ కృష్ణ, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రంగవల్లులు


చిట్యాల, జనవరి 12 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి పండగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నా యి. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ రంగవల్లుల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రశంసించారు.

# చిట్యాల లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

చిట్యాల, జనవరి 12 ప్రభాతవార్త :



చిట్యాల మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అర్పించారు. ముఖ్యఅతిథిగా బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాల చాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ బాటలో యువత పయనించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, నాయకులు గుండా సురేష్, వల్లాల ప్రవీణ్, గుర్రపు రవీందర్, శ్రీహరి, సాదా సదానందం, పిట్టల నాగరాజు, ల టికే స్వామి, కిషోర్, బండి ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు గజనాల రవీందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు

గణపురం జనవరి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు పంచామృతాలు, త్రివేణి సంగమ జలంతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను కోటగుళ్ళు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.



# అలరించిన ముగ్గుల పోటీలు

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

భూపాలపల్లి కారల్ మార్క్స్ కాలనీలో 25వ వార్డు కౌన్సిలర్ సజ్జనపు స్వామి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. కాగా, ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ నర్సింహారెడ్డి, పీసీసీ మెంబర్ చెల్పూరు మధు, కౌన్సిలర్ సజ్జనపు స్వామి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ

## విజేతలకు బహుమతులు అందజేసిన సిపి ఐ,ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎండి క్వార్టర్స్ కేఎల్ మహేంద్ర కాలనీలో సిపిఐ 28వ వార్డ్ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమోళి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ, సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్, సింగరేణి సేవా సమితి అధ్యక్షులు సునీత రెడ్డి పాల్గొన్నారు.. ఈ ముగ్గుల పోటీల్లో విజేతగా నిలిచిన పోటీదారులకు బహుమతులు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా రాజకీయాల్లో, చదువుల్లో, ఆటల్లో మరింత రాణించాలని వారు ఆకాంక్షించారు. ఎండి క్వార్టర్స్ లో కేఎల్ మహేంద్ర నగర్ లో గత ఐదు సంవత్సరాల నుండి సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ పోటీల్లో సుమారు వందమంది పైగా మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి నాయకులు .. సోతుకు ప్రవీణ్ కుమార్, కోరిమి సుగుణ, క్యాథరాజు సతీష్, మాతంగి రామచందర్, తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్,రాజా మహమ్మద్, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ నియామకం

కోల్ బెల్ట్, జనవరి 12, ప్రభాతవార్త

సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) భూపాలపల్లి బ్రాంచ్ కమిటీని నియమించినట్లు ఆ సంఘం అధ్యక్షులు కోలా నాగేంద్రబాబు (చంటి) తెలిపారు. బ్రాంచ్ సెక్రటరీగా మెలుగూరి రాజు, కుక్క మూడి కుమారస్వామి, ట్రెజరర్ గా మాద వెంకట రమణారెడ్డి, సలహాదారుగా మేకల సతీష్ యాదవ్, ఆర్గనైజర్ గా సుంకరి సతీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి గా తోట అరవింద్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీగా భోగి రాజేందర్ , సెక్యూరిటీ ఫిట్ సెక్రటరీగా దేవసేన రవీందర్ యాదవ్, జంగిలి కుమారస్వామి, ఎనగంటి కుమారస్వామి యాదవ్ , బొమ్మిడిపల్లి రామకృష్ణ, మద్దెల రాహుల్, మూడం మధుకర్, అల్లి శరత్ బాబు, కస్తూరి శేఖర్, గౌడ రమేష్ లను నియమించారు. ఈ మేరకు భూపాలపల్లి ఏరియా సింగరేణి జిఎం కు నియామక ప్రజలను అందజేశారు.



జయశంకర్ వార్త

# జాతీయస్థాయి ఇయర్స్ హ్యాండ్ బాగ్ పోటీలకు ట్రైబల్ గురుకులం క్రీడాకారుడు ఎంపి

కాటారం, జనవరి 12, ప్రభాతవార్త



జాతీయ స్థాయి యు /17 ఇయర్స్ హ్యాండ్బాల్ పోటీలకు కాటారం ట్రైబల్ గురుకులం క్రీడాకారుడు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి. లాలు తెలిపారు. నవంబర్ నెలలో మహబూబ్నగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి యు /17 ఇయర్స్ హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ లో వరంగల్ జట్టు తరుపున కాటారం గురుకులం క్రీడాకారుడు ఎం.చంటి అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 10 నుండి 14వరకు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయినట్లు వరంగల్ ఎస్ జిఎఫ్ ఐ ప్రధాన కార్యదర్శి దస్రు , భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ బి. లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ . రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి , పీడీ మహేందర్, పీఈటి శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బోర్ల గూడెం మండల సాధన సమితి కమిటీ ఏర్పాటు

మహాముత్తారం, జనవరి 12, ప్రభాతవార్త



బోర్లగూడెంలోని రైతు వేదికలో ఆదివారం మండల సాధన సమితి సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సమావేశంలో మండల సాధన సమితి సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి యొక్క కమిటీ బోర్లగూడ పరిసర 12 గ్రామపంచాయతీలలోని మాజీ ప్రజా ప్రతినిధులను, నాయకులను, మహిళలను, యువకులను మరొకసారి సమావేశపరిచి పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటుకు ముందుకెళ్లాల్సిందిగా తీర్మానించుకున్నారు. ప్రస్తుతం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్కకి మెమోరండం ఇస్తూ కార్యక్రమాలు ప్రారంభించాల్సిందిగా పేర్కొన్నారు. సాధన సమితి సమన్వయ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు కన్వీనర్ గా మాలోత్ నవరాం నాయక్, కో కన్వీనర్ గా ఆందే భాస్కరాచారి, కోఆర్డినేటర్ లుగా మాదరి సమ్మయ్య, డాక్టర్ ముదురుకోళ్ల రవి, ముకులోత్ సీతు నాయక్, బోద బాలాజీ నాయక్, యూత్ కమిటీ కన్వీనర్ గా అజ్మీర గణేష్, కోకన్వీనర్ గా జరుపుల వంశీ నాయక్, కోఆర్డినేటర్ గా దండిగా సన్నీ యాదవ్, బానోత్ యువరాజ్, సాధన సమితి ప్రధాన సలహాదారులుగా అజ్మీర పూల్ సింగ్ నాయక్, తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

చిట్యాల, జనవరి 12 ప్రభాతవార్త :



మండలంలోని నవాబుపేట, చింతకుంట రామయ్య పల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పర్లపల్లి రాజపోశయ్య, గూడెపు సంపత్ ల కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ లు ఆదివారం పరామర్శించి, ఓదార్చారు. వారి వెంట నాయకులు మడికొండ రవీందర్ రావు, రమణ చారి, సాదరాజు, వలబోజు నరేష్, మహమ్మద్ రఫీ, పప్పు శ్రీనివాస్, ఆమన గంటి శ్రీకాంత్, సాద రాజేష్, దేవునూరి మనోహర్, పప్పు సాగర్, చింత నిప్పుల యశ్వంత్, ఇసంపల్లి రాములు, పర్లపల్లి సాంబయ్య, దేవేందర్, కలువల సురేష్, రాజు, భద్రయ్య, వేముల శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

మహబూబాబాద్,జనవరి12,ప్రభాతవార్త: ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఆదివారం భారత్ వికాస్ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, బిజెపి, ఏబీవీపిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బివిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ స్వామివివేకానంద సూక్తులు యువతకు ఎంతో ఆదర్శప్రాయం అన్నారు. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యులు, వేదాంత యోగతత్వంలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు, రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు అని కొనియాడారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య మాట్లాడుతూ స్వామి



వివేకానంద జయంతి సందర్భంగా యువకులందరికి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు యువత పెడదారిన పడకుండా స్వామి వివేకానంద ఆశయ సాధనకోసం కృషిచేయాలని ధర్మరక్షణకు పాటుపడాలని యువకులందరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బివిపి ప్రధాన కార్యదర్శి ఒబిలిశెట్టి రామకృష్ణ, కోశాధికారి జైప్రకాష్‌లోయ, వివి నాగేందర్, ప్రభాకర్‌రెడ్డి, గణేష్, కృష్ణ, ఆవుల శ్రీనివాస్, ద్వారకాదాస్ జవర్, శ్రీనివాస్, శోభన్‌బాబు, వివేక్, బద్రినాథ్, మురళి, రాణాశంకర్, రజిత, ఇందుభారతి, రామచంద్రరావు, మహేష్, శ్రావణ్, యశ్వంత్, విశ్వనాథం, ముఖేష్, చాణక్య, ప్రజ్వల్, అర్జున్ సిద్దార్ధ్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## అఖిలభారత రైతుకూలీ సంఘం సంస్థల విలీనం

మహబూబాబాద్,జనవరి12,ప్రభాతవార్త:




అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఉన్న వి.కోటేశ్వరరావు, మండల వెంకన్న, మరో ఏఐకెఎంఎస్ అధ్యక్ష,కార్యదర్శులుగా ఉన్న మామిడాల బిక్షపతి, గౌని ఐలయ్యల రెండు సంస్థలు ఈ నెల 19న జిల్లాకేంద్రంలో విలీనం కానున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక భట్టుఅంజయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు వ్యవసాయ రంగం కుదేలవుతుందని, రోజురోజుకు సంక్షోభంలోకి వెళ్తుందని దీనికి ప్రధాన కారణం మన పాలకులే అన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రైవేట్ వారి చేతిలో పెట్టడానికి మోడీ ప్రభుత్వం అడుగులు వెస్తుందన్నారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వాలు రైతులు అప్పులపాలు అవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ఆపలేకపోతున్నారని విమర్శించారు. మద్ధతు ధరల చట్టాన్ని అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా రైతాంగం కోరుతున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పరిస్థితి లేదన్నారు. అమలయ్యేంత వరకు రైతాంగ ఉద్యమాలను తీవ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డేవిడ్‌కుమార్, సత్యనారాయణ, లాల్‌కుమార్, వెంకటేశ్వర్లు, సక్రు, గుజ్జు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎంపి

మహబూబాబాద్,జనవరి12,ప్రభాతవార్త: ఆదివాసి గిరిజన ప్రజాప్రతినిధుల శిక్షణా శిభిరం రాష్ట్ర టైకార్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో విజయవంతంగా పూర్తిచేసుకొని మహబూబాబాద్‌కు వచ్చిన టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడు బోడ రవి, పట్టణ అధ్యక్షులు తేజావత్ శంకర్‌నాయక్‌లను ఆదివారం మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ శిక్షణ ద్వారా మీకు లభించిన జ్ఞానాన్ని గిరిజన గూడెలు, తండాల్లోని ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ గిరిజన ఆదివాసిలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. రాబోయే కాలంలో గిరిజన ఆదివాసిలను కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందన్నారు. హెచ్.వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, గుంజె హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



## అవగాహన రాహిత్యమే విమర్శలకు కారణం

### -పునరావృతం అయితే సహించేది లేదు
### -సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి

బయ్యారం,జనవరి12,ప్రభాతవార్త:



మండలంలో గత కొన్నిరోజులుగా పార్టీ పేరు చెప్పుకొని పార్టీ పరువును తీయడమే కాక సంబంధం లేని విషయంలో నన్ను విమర్శించడం అవగాహన రహిత్యమేనని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ బాలాజిపేటలోని డ్వాక్రాకు సంబందించిన ఆర్థిక లావాదేవీలపై కాంగ్రెస్ పార్టీని లాగవద్దని, గ్రామంలో డ్వాక్రా, స్త్రీనిధి ఆర్థిక లావాదేవీలపై కాంగ్రెస్ పార్టీపై, నాపై విమర్శలు చేయడం విడ్యూరంగా ఉందన్నారు. తప్పు ఎవరు చేసిన శిక్ష అనుభవించక తప్పదని గ్రామాల్లో ఎమైనా సమస్యలు ఉంటే అక్కడే పరిష్కరించుకోవాలని దానిని పార్టీకి అనువదించవద్దన్నారు. మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తూ ఎమ్మెల్యే సహకారంతో మండల అభివృద్ధికి నిధులు తీసుకొస్తున్నానని తెలిపారు. అవకాశవాదంతో పార్టీలు మారినంత మాత్రాన సరిపోదని ఆ వ్యక్తులు గ్రామాభివృద్ధికి ఏం చేశారన్నదే ముఖ్యం అన్నారు. రాష్టంలో ప్రజాపాలన నడుస్తుందని అధికారులు చేయాల్సిన ఆ ప్రాంత సమస్యలపై చేస్తున్నారని తప్పులు, పొరపాట్లు చేస్తే సరిదిద్దుకోవచ్చని అదే అదునుగా చూసి బురద చల్లితే ఎవరు సహించరన్నారు. గ్రామాల్లో సమస్యలు వస్తే అక్కడే పరిష్కరించుకోవాలని ఆ సమస్యకు సంబందంలేని నాపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏదో ఒక సాకుతో సమస్య సృష్టిస్తే పార్టీ ఉపేక్షించదని క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, భూక్య ప్రవీణ్‌నాయక్, వెంకటపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ ఉత్తమ అవార్డు అందుకున్న ఐలయ్య

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి12,ప్రభాతవార్త:



పారుపల్లి రవిశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సూరుగు ఐలయ్యను గుర్తించి సామాజికసేవ పురస్కారాన్ని ఐఎఎస్ ఆఫిసర్ చింతల శ్రీనివాస్‌రావు, సూర్యకళ, పారుపల్లి రవిశ్రీ వారి సతీమణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఈ అవార్డుకు తనను ఎంపికచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. తాను చేసిన సేవలకు గాను ఈ అవార్డు వచ్చిందని పెర్కొన్నారు. అవార్డు వచ్చిన ఉత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. ఈ అవార్డు అందజేసిన నేషనల్ ప్రీమియర్ సంస్థ హైద్రాబాద్‌వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్,జనవరి12,ప్రభాతవార్త: జిల్లాలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయుటకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని టిఎంఆర్ మహబూబాబాద్ బాయ్స్-1 టిజిటి సైన్స్ ఒక పోస్టు పురుషులు, టిఎంఆర్ తొర్రూరు బాలికల పాఠశాల-1 టిజిటి ఇంగ్లీష్‌మీడియం స్త్రీలు,డోర్నకల్‌లోని టిఎంఆర్ జూనియర్ కళాశాలలో 2పోస్టులకు ధరకాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి గల వారు ఈ నెల 10నుండి 18వరకు పాత కలెక్టరేట్ రోడ్‌లోని సన సెక్యూరిటి ప్లెస్‌మెంట్ ఎజెన్సీలో ధరఖాస్తును సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు చిరంజీవి నెంబర్-9052174608 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఎలక్ట్రిక్ వాహనాలతోనే కాలుష్య నివారణ సాధ్యం

### -డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,జనవరి12,ప్రభాతవార్త:



సమాజంలో ఎలక్ట్రిక్ వాహనాలతోనే పర్యావరణాన్ని పరిరక్షించడం సాధ్యమవుతుందని మనందరి బాధ్యతగా ఎలక్ట్రిక్ బైకులను వాడాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని రహిముద్దిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎడిఎంఎస్ స్టార్ ఏజెన్సీస్ ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యంతో మానవాళికి ముప్పు వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజులు రద్దు చేస్తుందన్నారు. నాణ్యమైన వాహనాలను విక్రయించి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. పేద, మద్యతరగతి ప్రజలకు ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులో ఉండే విధంగా ధరలను నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు యుగంధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి, రవినాయక్, తాజుద్దిన్, అంబరీష, రాంలాల్, బిక్కునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ టౌన్,జనవరి12,ప్రభాతవార్త: జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని 26వ వార్డులో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ సూరనేని రాము మాట్లాడుతూ ప్రియాంకగాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా వారు భావితరాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పట్టణ ఉపాధ్యక్షులు బట్టు దేవ్‌సింగ్, పార్టీ సీనియర్ నాయకులు దండ వెంకన్న, వంశీ, వీరన్న, సురేష్, జీవన్ మహిళా నాయకురాళ్లు పొన్నబోయిన మాధవి, రాపాక పద్మ, పూరపాటి శోభ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# గీతాంజలి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నెల్లికుదురు, జనవరి 12,(ప్రభాతవార్త)
మండల కేంద్రంలోని గీతాంజలి పాఠశాలకు చెందిన 2009...10 విద్యాసంవత్సరంనకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంను 15సంవత్సరాల తరువాత పార్వతమ్మగూడెం ఎంకెఆర్ గార్డెన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదటగా పాఠశాల ఎచ్ఎం మద్ది వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఒక్కోరుగా తమతమ బాల్య విద్యాభ్యాసం, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం



ఇలా తమతమ వ్యక్తిగత బాల్య దశలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సభావేదికపై తమమత మనోభావాలను, బాల్యంలో చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను నేమరువేసుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం తమకు విద్యాభోధన చేసిన గురువులను జ్ఞాపకాలుగా మెమోంటోలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు బైరు శ్రీనివాస్, కొరివిశెట్టి దేవయ్య, మల్యాల నర్సయ్య, పల్లె రాజు, పులి సుభాష్‌లతోపాటు పూర్వ విద్యార్థులు మద్ది వినోద కుమార్, సందీప్, అజయ్, సింధూ, అనూష, క్రిష్ణ, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నర్సింహులపేట, జనవరి 12,(ప్రభాతవార్త)



మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు పరిధిలో మండల యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రియాంక గాంధీ జన్మదినంను పురస్కరించుకుని విద్యార్థులకు మిఠాయిలు, నోటు పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ మాట్లాడుతూ...దేశానికి సోనియా గాంధీ కుటుంబ ఎంతో అసవరమని విద్యార్థుల చదువుపై దేశ భవిష్యత్ ఆదారపడి ఉందని ప్రియాంక గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, మండల సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి, జిల్లా నాయకులు చిర్ర సతీష్, మండల కార్యదర్శి ఉపేందర్, నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

తొర్రూరు, జనవరి 12,(ప్రభాతవార్త)



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యవంతనికి దోహదపడతాయని శ్యాట్ తీగల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పువరస్కరించుకొని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శాట్ అధ్యక్షులు, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడ పోటీలను నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభను తీసేందుకు దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడికి మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ ప్రతినిధులు చంద్రశేఖర్ ,రవి ,కుమార్, వెంకటేష్, రాంబాబు, అజయ్, నరేష్, మహేందర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

మరిపెడ,జనవరి12,(ప్రభాతవార్త):
డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో జీవించాలని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆదివారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బీమరాజుపల్లి గ్రామంలో జిల్లా మాజీ రైతుసమన్వయ సమితి సభ్యులు జర్పుల కాలునాయక్, బాల్యతండా మాజీ సర్పంచ్ జర్పుల స్వాతి కుటుంబ సమేతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వివేకానంద జయంతి

### యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

తొర్రూరు,జనవరి 12,(ప్రభాతవార్త),



యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద అని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానంద 162 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వివేకానంద విగ్రహం అనంతరం వారు మాట్లాడుతూ నేటి యువత వివేకానందను ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని ధైర్యంగా ఉండాలని,అన్నారు. దేశ భవిష్యత్ యువతదే అని వారే మన సంపద అని చెప్పారని,నేటి కి ఆయన సూక్తులు, ఆలోచన స్ఫూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్ ,కౌన్సిలర్ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్‌రాజు, సంఘం మాజీ అధ్యక్షులు వజినేపల్లి అనిల్ కుమార్, కుర్ర శ్రీనివాస్, ఇమ్మడి రాంబాబు, గట్టు కమలాకర్, తేరాల సోమన్న, బుద్ధ శేఖర్, కర్నె నాగరాజు, రుద్రదేవ్, బిజ్జాల అమరేందర్, నాయకులు దీకొండ శ్రీనివాస్, రచ్చకుమార్ దారం కుమారస్వామి ఎం.డి అమీర్, జై సింగ్, కుమార్, ఫైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, గట్ల భరత్, చెన్నోజు విజయ్ కుమార్ నడిగడ్డ సందీప్, గంధం రాజు, కుమ్మరికుంట్ల వివ, తాటి జగదీష్, ధరావత్ తేజస్, సిహెచ్ శ్రీనివాస్, శివ గణేష్, నిమ్మల సంపత్, కొక్కొర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాకాల చెరువు నుండి బయ్యారం చెరువుకు నీటిని తరలించాలి

### -సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి

బయ్యారం,జనవరి12,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో కాకతీయులు నిర్మించిన పెద్దచెరువు నీటి వనరుల లభ్యతకై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసుకొని జిల్లాలో కొత్తగూడ, గంగారం మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడ, గంగారం మండలాల ఆవాస గ్రామం పుట్టభూపతి ప్రాంతంలో ప్రవహిస్తున్న పెద్ద వాగు పాకాల చెరువు నీటిని సుమారు 15కిలోమీటర్లు అతి తక్కువ దూరం తక్కువ ఖర్చుతో బయ్యారం చెరువుకు ప్రధాన వనరు అయిన పందిపంపుల వాగు ద్వారా నీటిని తరలిస్తే బయ్యారం, గార్ల, డోర్నకల్ మండలాలకు సాగునీరు అందుతుందన్నారు. అలాగే జిల్లాలోని నెలవంచ గ్రామంలో 1972లో నిర్మించిన చెక్‌డ్యాంను సవరించి నిర్మిస్తే దాని ద్వారా కంబాలపల్లి చెరువుకు అక్కడి నుండి బయ్యారంలోని బిఎన్ గుప్తా ప్రాజెక్టుకు నీటిని మలిస్తే రెండు ప్రాంతాల్లో సాగు, త్రాగునీరు పుష్కలంగా లభిస్తుందని, దీని ద్వారా ఉప్పలపాడు చెరువుకు నీరు లభించడంతోపాటు మహబూబాబాద్‌కు త్రాగునీటికి ఉపయోగపడుతుందన్నారు. ఇట్టి విషయాన్ని ఖమ్మం జిల్లా మంత్రులకు, మహబూబాబాద్, ఇల్లందు, డోర్నకల్ ఎమ్మెల్యేలకు, మంత్రి సీతక్కకు వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో తిరుమల ప్రభాకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్, వేల్పుల శ్రీనివాస్, రాము, సురేష్, రామారావు, వెంకటపతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అనంతాద్రిలో గోదారంగనాథుల కళ్యాణం

మహబూబాబాద్ టౌన్,జనవరి12,(ప్రభాతవార్త):



అనంతాద్రి స్వయంబు జగన్నాధ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం గోదా రంగనాధుల కళ్యాణాన్ని అర్చకులు గోదవర్తి చక్రధాచార్యులు, గోపాలకృష్ణమాచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతి యేడాది జనవరి మాసంలో గోదారంగనాథ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సంస్కృతి,సాంప్రదాయాలకు నిలయం తెలంగాణ

### -కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

మరిపెడ,జనవరి12,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా మహిళలు సంక్రాంతి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకుంటారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రంలో మహిళలు బతుకమ్మ తర్వాత అంత వైభవంగా సంక్రాంతిని జరుపుకుంటారన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.యుగంధర్‌రెడ్డి, అభినవరెడ్డి, రవీందర్‌రెడ్డి, రవినాయక్, తాజుద్దిన్, రాంలాల్, అష్రఫ్, బీకునాయక్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల సంక్షేమసంఘం కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గార్ల, జనవరి12 (ప్రభాతవార్త):



తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్‌నాయక్, ఉమ్మడి ఖమ్మంజిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వీరన్న, కోశాధికారి దేవానాయక్, కేంద్రకమిటి సభ్యులు ఎల్ఎఫ్ఎల్ వీరునాయక్, రమేష్, నరేష్, హీరాలాల్, తదితరులున్నారు.

# గంగిరెద్దులు...రంగురంగుల ముగ్గులు..

## సంక్రాంతి వేడుకకు సిద్ధమవుతున్న పల్లెలు

గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త

పల్లెల్లో మూడు రోజుల పాటు సందడి చేసే అతి పెద్ద పండుగ సంక్రాంతి పండుగ. ప్రతి సంవత్సరం పుష్యమాసంలో సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయంలో ఈ సంక్రాంతి పండుగను రంగురంగుల రంగవల్లుల మధ్య జరుపుకునే విషయం తెలిసిందే. ఈ సంవత్సరం ఈనెల 13 నుండి 15 వరకు సంక్రాంతి పర్వదిన సంబురాలను ప్రజలు జరుపుకోనున్నారు. ఆ మూడు రోజుల పాటు పల్లెల్లో సందడే సందడి. పవిత్ర ధనుర్మాసం ముగింపు సందర్భంగా తొలిరోజు భోగి పండుగతో సంక్రాంతి వేడుకలు ప్రారంభమవుతాయి. ఆరోజు గోపూజలతో పాటు వైష్ణవాలయాల్లో గోదాదేవి కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. ధనుర్మాసారంభం నుండి నెలరోజుల పాటు గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాలతో ధనుర్మాస వ్రతాన్ని ఆచరించిన భక్తులు గోదా కళ్యాణ వేడుకతో తమ వ్రతాన్ని ముగిస్తారు. ఈ క్రమంలో ఈనెల 13న భోగి పండుగ సందర్భంగా గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో, మండలంలోని మదనాపురంలో ఉన్న శ్రీగోదా లక్ష్మీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాకళ్యాణోత్సవాని కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోజు తెల్లవారుజామున భోగి మంటలు వేసి సాంప్రదాయ వేడుకను కూడా జరుపుకుంటారు. అదే విధంగా ఈనెల 14న సంక్రాంతి, 15న కనుమ పండుగ జరుపుకోనున్నారు. ఈ సంక్రాంతి పండుగకు





ప్రత్యేకంగా గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల ఎగురవేతలు, క్రీడోత్సవాల నిర్వహణలు, ముగ్గుల పోటీల హడావిడితో గ్రామాలన్నీ కోలాహలంగా కనిపిస్తాయి. మండలంలో కూడా గ్రామాల్లో ఇప్పటికే గంగిరెద్దుల ఆటలు ప్రారంభించారు. సెలవులకు ఇళ్లకు చేరుకున్న పిల్లలు, యువకులు గ్రామీణ క్రీడల్లో మునిగి తేలుతున్నారు. సంక్రాంతి ముగ్గులతో ముంగిళ్లను నింపేసేందుకు రకరకాల రంగులు మార్కెట్లో విక్రయిస్తున్నారు. ముగ్గుల కోసం రంగులను ఇళ్ల ముందుకే తెచ్చి అమ్ముతున్నారు. మొత్తానికి ఈ మూడు రోజుల సంక్రాంతి పండుగను కన్నుల పండుగగా జరుపుకునేందుకు మండలంలోని గ్రామాలు సిద్ధమవుతున్నాయి. ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో అలరిస్తున్నాయి.

# మచ్చర్ల అడవుల్లో మల్లన్న జాతర

### శోభాయాత్రతో ప్రారంభమైన వేడుక
### 14న మల్లన్న కళ్యాణోత్సవం
### మూడు రోజులపాటు ఉత్సవాలు
### ఎమ్మెల్యే చొరవతో బోరు, లైట్లు

గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల శివారులో ఉన్న దేవుని గుట్ట అటవీప్రాంతం మూడు రోజుల పాటు భక్తజన సందోహానికి, జాతర సందడికి వేదిక కానుంది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జాతర అడవిలో నేటి నుండి సందడి చేయనుంది. యాభయ్యేళ్లక్రితం గ్రామానికి తూర్పున ఉన్న దేవుని గుట్టపై వెలిసిన మల్లిఖార్జునస్వామికి ప్రతి యేటా సంక్రాంతి పర్వదినం సందర్భంగా కళ్యాణోత్సవం నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీగా వస్తున్నది. ఈవేడుకలతో మూడు రోజుల పాటు ఈ ప్రాంతం జనారణ్యంగా మారనుంది. గ్రామ యాదవుల సహకారంతో కొన్నేళ్లుగా క్రమంగా దేవుని గుట్టపై గుడి ఏర్పాటు, విగ్రహాల ఏర్పాటు వంటివి సమకూర్చుకున్నారు. జాతరలో భాగంగా గుట్టపై మల్లిఖార్జునస్వామి, మేడలమ్మ, కేతమ్మ దేవతల వారి కళ్యాణోత్సవం అనంతరం చివరి రోజు గుట్ట కింద ఉన్న ఎల్లమ్మ తల్లి వద్ద కూడా పూజలు నిర్వహించి వనభోజన వేడుక నిర్వహించడం కూడా ఆనవాయితీ. ఆరోజు వివిధ గ్రామాల నుండి అక్కడికి తరలివచ్చే భక్తుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా వచ్చి ఎల్లమ్మతల్లి కళ్యాణవేడుక, ఇతర కార్యక్రమాలను తిలకించడంతో పాటు వనభోజన కార్యక్రమం చేపడతారు. జాతర సందర్భంగా గుట్టమీద, గుట్ట కింద దేవతలకు బోనాలు సమర్పించే ఘట్టం భక్తులకు కనువిందు చేస్తుంది. ఇది ఈ జాతర ప్రత్యేకతగా చెప్పవచ్చు. మొత్తానికి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్న ఈ జాతరను ఈ సారి కూడా విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేసారు. జాతరకు సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేసి ఆదివారం సాయంత్రం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి యాదవ భక్తులు జాతర స్థలానికి చేరుకున్నారు. ఇక ఈనెల 13 నుండి 15 వరకు గుట్ట వద్ద ఈ జాతర కొనసాగనుంది. జాతర నిర్వహణ కొరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వేడుకలను కనువిందు చేసేందుకు సిద్ధం చేసారు. జాతరలో భాగంగా 13న సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. ఈనెల 14న మంగళవారం గుట్టపై ఉన్న గుడిలో కొలువుదీరిన మల్లిఖార్జునస్వామి, కేతమ్మ, మేడలమ్మల కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1.30 గంటలకు ఈ వేడుక నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆ తర్వాత అదే రోజు సాయంత్రం దేవతలకు పట్నాలు తొక్కి బోనాలు సమర్పించే ఘట్టం భక్తులకు కనువిందు చేయనుంది. ఈ కార్యక్రమం తర్వాత భక్తులు దీక్ష విరమణ చేసి గుట్ట కిందికి దిగి ఎల్లమ్మతల్లి గుడికి చేరుకుంటారు. ఆ తెల్లవారి 15న బుధవారం ఎల్లమ్మ గుడి వద్ద పట్నాలు వేసి ఒగ్గు కథలు చెప్పడం, మేకపోతును మత్త కొల్పడం, అనంతరం బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం వంటి కార్యక్రమాలను పూర్తి చేసి జాతరకు ముగింపు పలుకుతారు. జాతర ఆసాంతం పూజారులు చెప్పే ఒగ్గు కథలు, వేసే రంగురంగుల పట్నాలతో భక్తులకు వీనులవిందుతో పాటు కనువిందు కూడా చేస్తాయి. కాగా ప్రతియేటా తరలివచ్చినట్లుగానే భక్తులు ఈసారి కూడా జాతరకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**ఎమ్మెల్యే చొరవతో బోర్‌వెల్, సోలార్ లైట్లు...**

మచ్చర్ల మల్లిఖార్జునస్వామి జాతర స్థలంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ చొరవతో ఈ సంవత్సరం సోలార్‌లైట్లు, బోర్‌వెల్ సౌకర్యాలను ఏర్పాటు చేసారు. గత సంవత్సరం జరిగిన జాతరకు విచ్చేసి మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేకు జాతర నిర్వాహకులు తమకున్న ఇబ్బందుల గురించి ఏకరవు పెట్టారు. దీంతో తన సిడిపి నిధుల నుండి జాతర ప్రాంగణంలో విద్యుదీకరణ, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు ఆ దిశగా చర్యలు చేపట్టారు. జాతర ప్రాంగణంలో విద్యుదీకరణ కొరకు ప్రాసెస్ కొనసాగిస్తునే తొలుత తాత్కాలికంగా గుట్టపైన, కింద సోలార్ లైట్లను ఏర్పాటు చేసారు. ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో భక్తుల మంచినీటి అవసరాలు తీర్చేందుకు ఒక బోర్‌వెల్‌ను కూడా వేసారు. దానికి మోటారును అమర్చే పనిని కూడా ఆదివారం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.









## క్రీడాకారులకు టీషర్ట్స్ ను అందజేసిన జాడి వెంకటేశ్వర్లు

గంగారం జనవరి 12(ప్రభాతవార్త)

మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాలమేరకు, ములుగు నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనమేరకు గంగారం మండలంలోని కొమాట్లగూడెం గ్రామ యువ క్రీడాకారుల




ప్రోత్సాహంతో క్రీడలకు సంబంధించిన టీషర్ట్స్ ని ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు క్రీడాకారులకు స్వంత ఖర్చులతో 45 టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యారంగం తో పాటు క్రీడారంగంలో కూడా ప్రావీణ్యత పొందాలని సూచించారు. మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని రాజకీయ రంగంలో కూడా యువత తమ పాత్రను పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్థులు పాల్గొన్నారు

## జాతరలో సోలార్‌లైట్లకు ఎంపి హామీ

గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క జాతర ప్రాంగణంలో సోలార్ లైట్ల ఏర్పాటుకు మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ హామీ ఇచ్చారు. జాతర ప్రాంగణంలో లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో జాతర కమిటి ప్రతినిధులు ఆదివారం మహబూబాబాద్‌లో ఎంపి బలరాంనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. మండలంలోని మచ్చర్ల సమీపంలోని అటవీ ప్రాంతంలో



ఉన్న వట్టెవాగు ఒడ్డున రెండు దశాబ్దాలుగా ప్రధాన జాతర, మినీ జాతరలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో మినీజాతర జరగనుంది. పెద్దెత్తున తరలివచ్చే భక్తుల సౌకర్యం కొరకు జాతర ప్రాంగణంలో మంచినీటి సౌకర్య కల్పనతో పాటు సోలార్ లైట్లు పెట్టించాలని కోరగా ఎంపి సానుకూలంగా స్పందించినట్లు కత్తి స్వామి, రమేష్‌నాయక్ తెలిపారు. వెంటనే వాటి మంజూరికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపిని కలిసిన వారిలో మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి యాకుబ్‌పాషా, శివకృష్ణ, యాదగిరి, మండల మల్లేష్, జాతర కమిటి ప్రతినిధులు కారం లక్ష్మయ్య, వాసం భద్రయ్య తదితరులు ఉన్నారు.

## బిజెపి మండలాధ్యక్షుడిగా రాసమల్ల

గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ గూడూరు మండలశాఖ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన రాసమల్ల వెంకటేశ్వర్లును నియమించారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ సంస్థాగతంగా చర్యలు తీసుకుంటున్న క్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని మండలాల్లో పార్టీ అధ్యక్షుల, జిల్లా కౌన్సిల్ సభ్యుల ఎంపిక చేపట్టింది. ఇటీవల కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టిన అనంతరం గూడూరు మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లును నియమిస్తున్నట్లు జిల్లా బిజెపి సంస్థాగత ఎన్నికల అధికారి నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి ఆదివారం ప్రకటించారు. కాగా తన నియామకానికి సహకరించిన పార్టీ మండల, జిల్లా నాయకులకు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.



# భక్తుల పాలిట పెన్నిది శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి



**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**
మండలంలోని లింగగిరి గ్రామంలో ఉన్నటువంటి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి భక్తుల పాలిట పెన్నిదిగా నిలిచి భక్తులతో పూజలందుకుంటున్నాడు. దశాబ్దాల కాలంగా గ్రామంలో ఉన్నటువంటి చెన్నకేశవస్వామి భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ వారి కొంగు బంగారంగా మారాడు. గ్రామంలోని పెద్ద గుట్టలో సుమారు 4వేల సంవత్సరాల క్రితం చెన్నకేశవస్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా వెలిశాడని గ్రామస్తుల విశ్వాసం ఈ క్రమంలో స్వామివారికి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన అభివృద్ధి ప్రధాత దొడ్డ మోహన్‌రావు స్వయంగా కోట్లాది రూపాయలు వెచ్చించి నూతన ఆలయాన్ని నిర్మింప చేశారు.

### నేటి నుండి జాతర ప్రారంభం...

కాగా ఆలయంలో ఉన్నటువంటి చెన్నకేశస్వామి జాతర నేటి నుండి మూడు రోజుల పాటు జరుగనుంది భోగి పండుగ రోజున గోద కళ్యాణం, గణపతి పూజ, పుణ్యావాచకం స్వామి అభిషేకం, సంక్రాంతి పర్వదినాన మహాజాతర ప్రభబండ్లు తిరగడం జరుగుతుందని, 15న కనుమ పండుగ రోజున స్వామివారి ఊరేగింపు చేయనున్నారు.

### తరళిరానున్న భక్తులు...

కాగా ఈ జాతరకు చెన్నారావుపేట, నెక్కొండ, నర్సంపేట, గూడూరు, తదితర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల వారు సైతం





తరళిరానున్నారు. సంక్రాంతి పర్వదినం వేళ బందువులతో జాతరలో సందడి నెలకొననుంది. ముఖ్యంగా గుట్టముందు ఉన్నటువంటి గద్దె వద్ద భక్తులు కొరవితండాలతో కానుకలు చెల్లించుకోనున్నారు. కాగా మూడు రోజుల పాటు కొనసాగే జాతరలో భక్తులకు పూజా వంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతామని ఆలయ పూజారి సముద్రాల సుదర్శణచార్యులు తెలిపారు. జాతరలో మూడు రోజుల పాటు కొనసాగనున్న చెన్నకేశవస్వామి జాతరలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ నిర్మాణ దాత దొడ్డ మోహన్‌రావు మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, స్పెషల్ ఆఫీసర్ రణదీప్, పంచాయతీ కార్యదర్శులు శ్యాంప్రసాద్‌లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే విద్యుత్ దీప అలంకరణ ఏర్పాటు చేశామని త్రాగునీటి సౌకర్యంతో పాటు దుకాణాల సముదాయాలకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కాగా జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా జాతర ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. నిరంతరం పోలీసుల నిఘాతో పాటు సీసీ కెమెరా ఏర్పాట్లు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న జాతర
## జాతర ఏర్పాట్లకు సర్వం సన్నద్దం
## పనుల్లో నిమగ్నమైన అధికారులు, పాలకులు, నాయకులు



# మంత్రి పొంగులేటి కి మొక్కను అందజేసిన కలెక్టర్



**ములుగు, జనవరి 12, ప్రభాతవార్త :**
హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, తెల్లం వెంకట్రావు , హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో శ్రేయస్సు సాధించాలి..
### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆదివారం తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

# జనగామలో హత్య కలకలం..

మొదటిపేజీ తరువాయి

కాగా, సదరు వ్యక్తిపై చేయిచేసుకోవడంతో వెంకన్నపై కక్షపెంచుకొని రెండేళ్ల అనంతరం శనివారంరాత్రి వినాయకబార్ వెనుకాల గల చెట్లపొదల్లో తాగడానికి ముగ్గురు స్నేహితులు రాగా, అదే సమయంలో అక్కడికి వెంకన్నకూడా రావడంతో వెంకన్నపై కక్షపెంచుకొని ఉన్న సదరు వ్యక్తి ఇదేఅదనుగా భావించి వెంకన్నతో వాగ్వాదానికి పాల్పడి వెంకన్నను బార్ వెనుకాల బండరాయితో కొట్టి హత్యచేసి ఆనవాళ్లు గుర్తుపట్టకుండా దహనానికి పాల్పడ్డారు. కాగా, ఈసంఘటన ఆదివారం ఉదయం హత్య ఉదంతం వెలుగులోకి రావడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీపుటేజీల ద్వారా సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

### -పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..:

ఆదివారం ఉదయం సుమారు 8గంటల సమయంలో జనగామపట్టణంలోని వినాయక బార్ వెనకాలగల ఖాళీ స్థలంలో ఒక వ్యక్తిమృతదేహం లభించిందని, అట్టి మృతదేహం వివరాలు తెలుసుకోగా మృతుడు మహబూబాబాద్ కి చెందినటువంటి వెంకన్నగా గుర్తించడమైందని, ఇతను సుమారు 15సంవత్సరాల నుండి జనగామ రైల్వే స్టేషన్లో భిక్షాటన చేస్తూ, కోతులను ఆడించుకుంటూ జీవనం సాగిస్తున్నాడని మృతుడి స్నేహితుడు అయిన శ్రీకాంత్ ద్వారా తెలిసింది. మృతదేహాన్ని గుర్తు పట్టకుండా ఉండడానికి మృతదేహన్ని కాల్చడం జరిగింది. మృతునీ స్నేహితుడైన శ్రీకాంత్ యొక్క ఫిర్యాదు మేరకు జనగామ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# రైతు భరోసా కోసం రైతన్నల ఎదురుచూపు..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ నాయకులు రైతులకు రైతుబంధువేస్తే ఎన్నికలలో ప్రభావం చూపెడుతుందని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో ఎన్నికల కమిషన్ ఆ పథకాన్ని ఆపివేసింది.. అయితే అనూహ్యంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిబ్రవరి నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా వేస్తామని హామీలు కుమ్మరించిన అతి కష్టం మీద గత ప్రభుత్వ అమలు చేసిన రైతుబంధు పథకాన్ని అమలు చేసి కేవలం ఎకరానికి 10000 మాత్రమే చెల్లించింది. ఆ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనేక సమావేశాల్లో రైతు బంధు పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని వ్యవసాయ యోగ్యం కానీ భూములకు కూడా రైతుబంధు వేస్తున్నారని దీనిపై ఒక కమిటీ వేస్తామని తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో కమిటీని వేశారు. ఆ కమిటీ ప్రతి జిల్లాలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు తీసుకుని జూలైలో నివేదిక వస్తుందని ఆగస్టులో కొత్త నిబంధన రూపొందించి రైతు భరోసా వేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే ఇంతవరకు ఆ కమిటీ రిపోర్ట్ ఇవ్వకపోవడం ప్రతిసారి వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ప్రభుత్వం కాలం వెలదీస్తోంది. .. గత సంవత్సరం రెండు సీజన్లకు మొండి చేయి గత డిసెంబర్ 9వ తేదీన అట్టహాసంగా ప్రమాణం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరిలోనే రైతు భరోసా వేస్తామని రైతులు ఎలాంటి అనుమానం పెట్టుకోవద్దని అనేక సభలు సమావేశాల్లో రైతులకు హామీ ఇచ్చారు అయితే గత రెండు సీజన్లు ప్రధానంగా వానాకాలం రైతు భరోసా వస్తుందని ఎదురు చూసిన రైతులకు ప్రభుత్వం మొండి చేయి చూపించింది... .. జనవరి 26 నుండైనా రైతు భరోసా పథకం అమలు చేస్తారా? కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా జనవరి 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు రైతు భరోసా పై విధివిధానాలు రూపొందించుకోవడం 5 ఎకరాల వరకు అని ఒకసారి 7 ఎకరాల వరకు అని మరోసారి ప్రస్తుతం ఎన్ని ఎకరాల వరకు అయినా కేవలం వ్యవసాయ యోగ్యమైన భూమికి పరిమితులు లేకుండా రైతు భరోసా వేస్తామని ప్రభుత్వం చెబుతున్న ఈసారైనా రైతుబంధు వేస్తారా లేదా అని వరంగల్ జిల్లా వ్యాప్తంగా 90 వేల మంది రైతులు ఎదురుచూస్తున్నారు...



# పార్టీ కార్యాలయం దేవాలయందాడిని సహించబోం

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

*జనవరి 12, ప్రభాతవార్త బాలసముద్రం :*
బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆదివారం రోజున ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మీడియా ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నామని, చర్యకు ప్రతిచర్య ఉంటుందని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. పార్టీలు ఏవైనా వాటి కార్యాలయాలు ఆయా పార్టీలకు పవిత్ర దేవాలయాలని , మా పార్టీ కార్యాలయం పై దాడిని సహించబోమని హెచ్చరించారు. ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ పోరాడుతోందని , అందుకే పార్టీ కార్యాలయంపై దాడి చేశారని, బీఆర్ఎస్ పార్టీ 60 లక్షల సభ్యులు కలిగిన పార్టీ అని దాడికి దిగితే తాము ప్రతి దాడి చేస్తామని, కానీ పార్టీ అధినేత కేసీఆర్ గారు శాంతియుత మార్గాన్ని సూచించారని, అదే శాంతిమార్గంతో తెలంగాణ సాధించారని అన్నారు. దాడులకు భయపడబోమని తెలిపారు. ప్రజాస్వామ్య వాదులు ఈ దాడులను ఖండించాలని కోరారు. పోలీసుల సమక్షంలోనే దాడి.. ప్రజాస్వామ్యంపై దాడే... మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ మా పార్టీ భువనగిరి కార్యాలయంపై దాడి పోలీసుల సమక్షంలో జరగడం బాధాకరం, ఈ దాడిని ప్రజాస్వామ్యంపై దాడి గానే భావిస్తున్నాం. తెలంగాణలో ప్రజాపాలన పోయి ప్రశ్నించేవారిపై దాడులు పెరిగిపోయాయి. ప్రజా పాలన కాస్త ప్రతీకార పాలనగా మారింది. మా శ్రేణుల పై దాడులు జరుగుతున్నాయి. ఇకపై చర్యకు ప్రతిచర్య ఉంటుంది. దాడుల సంస్కృతి... బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ తెలంగాణలో ప్రశ్నించేవారిపై దాడులు చేసే సంస్కృతి నడుస్తోంది, ఈ సంస్కృతి ప్రజాస్వామ్యానికి హానికరం. దాడులకు కాంగ్రెస్ తెగబడితే... భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ప్రతిఘటన తప్పకుండా ఉంటుంది, పోరాటాలు, కేసులు మాకు కొత్త కాదు దాడులు చేసినా పోరాటం ఆపం.. బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ప్రజల తరపున గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ పార్టీ పోరాడుతోంది, లగచర్ల రైతులు, రైతుబంధు, రుణమాఫీ, 6 గ్యారంటీలు, 420 హామీల అమలుపై ప్రశ్నిస్తున్నాం. అందుకే బీఆర్ఎస్ నాయకులపై కేసులు, పార్టీ కార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయి. అయినా మా పోరాటం ఆపబోం. పత్రికా ప్రకటన సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు, సారం రఘు, విద్యార్థి నాయకులు పబ్బోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, నాయకులు రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, పెద్ది రాజు, రఘు, రమేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# పరకాలలో వైట్ కాలర్స్ దందా !

## ఫిర్యాదు వస్తే చాలు... వాళ్ళు వాలు పీక్కు తినడమే రివాజు

*(పరకాల ప్రభాతవార్త)*
అది పురపాలక సంఘం కేంద్రం. బస్ స్టేషన్ చౌరస్తా... అక్కడ ఒక టీ హోటల్ ఉంటుంది. అది వైట్ కాలర్ ల అడ్డా. ఇది పరకాలలో కొనసాగుతున్న వైట్ కాలర్స్ దందా. ఫిర్యాదు వచ్చిందా చాలు, వెంటనే అక్కడ వాలిపోతారు. ఈ తంతు పరకాలకు చెందిన తృతీయశ్రేణి నాయకులు. ఫిర్యాదు దారులను పీక్కు తినడం వాళ్ళ రివాజు. ఈ వైట్ కాలర్స్ వర్గాలు ఏరియాల వారిగా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. వీళ్లది అంతుచిక్కని తీరు. ఒక వర్గం రెండు వర్గాలుగా విడిపోతుంది. ఫిర్యాదులు చేసుకున్న వారి వద్ద విడిపోయిన వైట్ కాలర్స్ వర్గీయులు వాలిపోతారు. న్యాయం చేస్తాం... పెద్దల సమక్షంలో పంచాయతీ చేసుకుంటామని చెప్తుస్తారు. తీరా పంచాయతీకి తేది ఖరారు చేస్తారు. రెండు వర్గాలకు చెందిన వైట్ కాలర్స్ సదరు ఫిర్యాదుదారుల వద్దకు వేర్వేరుగా వెళ్తారు. నీకు అనుకూలంగా తీర్పు చెబుతామని, ఎంత ఇస్తావని గుత్తాగా రేటు మాట్లాడుకుంటారు. ఒక్కసారిలో పంచాయతీ పూర్తి కాదు. దానిని వాయిదాలు వేస్తూ వస్తుంటారు. పంచాయతీ వచ్చినప్పుడల్లా టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం విందు భోజనం వాళ్ళ మెను. ఒక్క వాయిదా ఆగిపోయిన రోజువారీగా రూ.1000 చొప్పున ఇవ్వవలసిందే. వివిధ రకాల పంచాయతీలను వీళ్ళు గుత్తాగా తీసుకుంటారు. ఒక్కో రకమైన పంచాయతీకి ఒక్కో రేటు. ఈ పంచాయతీల్లో డబ్బులు తీసుకోవడం, తినడం వరకే, భార్యాభర్తల పంచాయతీ అనుయాయుల గొడవ, గెట్టు తగాదా, దాడులు చేసుకున్న కేసులు. ప్రేమికుల గొడవలు ఇలా ఒక్కొక్క సపరేటే. కొన్ని పంచాయతీలను సుపారి స్థాయిలో తీర్పులు, కొందరి వద్ద వాయిదా పేరా తిని, తాగడం వీళ్ళ రివాజు. ఈ వైట్ కాలర్స్ లో ఒక్కొక్క పార్టీకి చెందిన తృతీయశ్రేణి నాయకులు ఉండడం గమనార్హం. వీళ్ళకు ఎలాంటి సొంత వ్యాపకాలు ఉండవు. వైట్ కాలర్స్ పంచాయతీల ద్వారానే వాళ్ళ జీవనం. ఈ వైట్ కాలర్స్ లో కొందరి భార్యలు ప్రభుత్వ ఉద్యోగులు కావడం గమనార్హం.

# భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన వివేకానందుడు

## - బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

*పరకాల ,జనవరి 12 (ప్రభాత వార్త )*
వివేకానందుడు భారతీయ సంస్కృతి హిందూ మతం యొక్క వైవిధ్యమైన వారసత్వాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అన్నారు.ఆదివారం పరకాల పట్టణ బీజేపీ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ స్వామి బోధనలు మనలోని ఆత్మ శక్తిని గ్రహించేలా చేశాయన్నారు.నిస్వార్థ ప్రేమ దేశం పట్ల అంకిత భావం కలిగి ఉండాలన్న ఆయన భోధనలను నేటి యువత ఆచరించాలన్నారు.వివేకానందుడిని ప్రపంచ ఆధ్యాత్మిక నాయకులలో ఒకరిగా గౌరవించుకుంటూ జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.భారతదేశాన్ని ప్రేమించి, నిద్రాణమై ఉన్న భారతీయ సమాజాన్ని జాగృతం చేసి, భారతీయ సంస్కృతి సంప్రదాయాల విశిష్టతను అమెరికా, ఇంగ్లండ్ తదితర పాశ్చాత్య దేశాలలో చాటిచెప్పిన భారతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి, జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న, నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయకుమార్, మారేడుగొండ భాస్కరాచారి, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మిడిదొడ్డి నరేష్, దుబాసి కృష్ణ ప్రసాద్, ఆర్ పి సంగీత, గునిగంటి రఘుపతి, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగరావు, దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, బీరం రాజిరెడ్డి, సంఘ నరేష్, చంద్రిక అశోక్, పల్లెబోయిన భద్రయ్య, తాడిశెట్టి రజినీకాంత్, సత్యం పాల్గొన్నారు.



# బీజేపీ మండల అధ్యక్షుని గా రాజ్ కుమార్ గౌడ్

*పరకాల జనవరి 12 (ప్రభాత వార్త )*
పరకాల మండల బీజేపీ నూతన అధ్యక్షుని గా కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ను జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ప్రకటించారు . గతంలో రాజ్ కుమార్ బీజేపీ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ సేవలు చేసి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తనని భాజపా మండల అధ్యక్షుని గా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు, తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.అందరి సహకారంతో బిజెపి పార్టీని గ్రామస్థాయి నుండి, మండల జిల్లా రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసి రాష్ట్రంలో బిజెపి అధికారంలో వచ్చే వరకు కృషి చేస్తానని అన్నారు. మండలంలోని పార్టీ బలోపేతానికి , పార్టీ సూచించిన ఆదేశాల మేరకు అందరితో కలిసి పనిచేస్తానని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో పరకాల మండలంలో గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.తన నియమకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్,కాచం గురు ప్రసాద్,గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్,కొండి జితేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



# సామాజిక సేవలో...మదర్ ఫౌండేషన్

## మదర్ ఫౌండేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వినయ్ భాస్కర్

*జనవరి 12, ప్రభాతవార్త బాలసముద్రం :*
గత కొన్ని సంవత్సరాలుగా సంగీత, సాహిత్య,సామాజిక,స్వచ్ఛంద సేవలు అందిస్తున్నటువంటి మదర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ ,బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు, రైతులకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్న మదర్ ఫౌండేషన్ ఎందరికో ఆదర్శం అని అన్నారు. ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, వివిధ రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి, ప్రతి సంవత్సరం కొన్ని వందల మందికి జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నటువంటి మదర్ ఫౌండేషన్ సేవలు గొప్పవని తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలు చేయాలని, కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు,సారం రఘు, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, నాయకులు రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, పెద్ది రాజు, రఘు, రమేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# పండగకి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్త

## హసన్ పర్తి సీఐ చేరాలు.

*హసన్ పర్తి, జనవరి 12, ప్రభాతవార్త.*
సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళుతున్న హసన్ పర్తి మండల ప్రజలను ఉద్దేశించి స్థానిక సీఐ చేరాలు క్రింది సూచనలు చేశాడు. ఊర్లకు వెళ్లే వారు ఇంటి భద్రత కోసం ఈ జాగ్రత్తలు పాటించాలని కోరాడు. ఊరుకు వెళ్లే ముందు పేపర్ పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని చెప్పండి ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టండి. మీ దిది కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి. ఇంటి ఆవరణలో/హాల్లో లైట్ వెలిగేలా చూడండి ఇంటి ముందు ప్రతిరోజూ శుభ్రం చేయమని పనివాళ్ళకు చెప్పండి. స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించాడు.

## బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రథమ సంవత్సరం కాంటాక్ట్ తరగతులకు హాజరు కావాలి :

### ఆచార్య సుంకరి జ్యోతి, ప్రిన్సిపాల్ :

ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) జనవరి 11: ఈ ఆదివారం డిసెంబర్ 29 వ తేదీన అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కాంటాక్ట్ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కోర్సు కోఆర్డినేటర్, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, అయిన ఆచార్య సుంకర జ్యోతి తెలిపారు. ఇందులో భాగంగా ప్రథమ సంవత్సరం ఎంఏ ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అలాగే ఎమ్మెస్సీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ మరియు మ్యాథమెటిక్స్, ఎం కామ్, లీలిక్లీ మరియు తీలిక్లీ తరగతులు ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహిస్తామని విద్యార్థులు అందరూ సకాలంలో హాజరై తమ తమ కోర్సులను నేర్చుకోవాల్సిందిగా కోరారు.

## రాజ్ కుమార్ అరెస్ట్ అక్రమంమాజీ చీఫ్ విప్,

**బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

జనవరి 12, ప్రభాతవార్త బాలసముద్రం : అక్రమ కేసులు, అరెస్టులతో మీడియా గొంతు నొక్కడం అప్రజాస్వామికం అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ



జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలుపుతూ… ప్రజల గొంతుకై యూట్యూబ్ వేదికగా పని చేస్తున్న శిబి గిజు జర్నలిస్టు, గిరిజన బిడ్డ రాజ్ కుమార్ ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజ్ కుమార్ కుటుంబాన్ని ఆయన ఆదివారం రోజున పరామర్శించారు. కుటుంబసభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల అభిప్రాయాలను బహిర్గతం చేస్తున్నందుకే రాజ్ కుమార్ అక్రమ అరెస్ట్ అని , ప్రభుత్వ చర్య తో కాంగ్రెస్‌ది అణచివేతల పాలన అని అర్థమవుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న పౌర సమాజంపై సైతం ఇటువంటి కేసులే పెడుతున్నారని, అక్రమ అరెస్టులు చేస్తున్నారని వివరించారు. ప్రజల తరఫున పోరాటం చేస్తామని, కలిసి వచ్చే శక్తులను కాపాడుకుంటామని అన్నారు.

## కొత్తకొండ జాతరకు ప్రత్యేక బస్సులు

**వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు**

డిసెంబర్ 12, ప్రభాతవార్త బాలసముద్రం : కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరకు ప్రత్యేకంగా అదనపు బస్సు సర్వీసులను నడపనున్నట్లు వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు . ఆదివారం కొత్తకొండ జాతరలో తాత్కాలిక బస్టాండ్లో ఏర్పాటును ఆయన పరిశీలించారు. హనుమకొండ, హసన్ పర్తి, ముల్కనూర్ మీదుగా కొత్త కొండకు బస్సులు నడుస్తాయని తెలిపారు . రేపటినుండి అనగా జనవరి 13 నుండి జనవరి 16 వరకు ఇట్టి సర్వీసులు నడుస్తాయని తెలిపారు. పెద్దలకు 60 రూపాయలు, చిన్నారులకు ..30 రూపాయలు టికెట్ ధర నిర్ణయించినట్లుగా తెలిపారు. ఇట్టి అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

జనవరి 12 (ప్రభాత వార్త ) ఆత్మకూరు మండలంలోని పెంచికల్ పేట, ఆత్మకూరు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ నాయకులు జిల్లపెల్లి అచ్చాలు, భాషబోయిన రవి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుల మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లెతాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, పెంచికల్ పేట మాజీ సర్పంచ్ కోరే లలిత రమేష్, మాజీ ఎంపిటిసి మందపెల్లి మమత రవీందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు పావని రవీందర్, జిల్లపెల్లి సుధాకర్,బిఆర్ఎస్ నాయకులు మందపెల్లి మధుకర్,నత్తి సుధాకర్, భాష బోయిన సాగర్, రేవూరి ప్రవీణ్ రెడ్డి, మందపల్లి సంజీవయ్య, భాష బోయిన పైడి, రేవూరి సంపత్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు, మండల యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఉత్తమ అధ్యక్షుడిగా రమేష్ కు అవార్డు

హసన్ పర్తి, జనవరి 12, ప్రభాతవార్త: ఇంటర్నేషనల్ (303) వాకర్స్ అసోసియేషన్ ఉత్తమ అధ్యక్షుడిగా హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆదివారం అవార్డు అందుకున్నాడు. హనుమకొండ ఏకశిల జయశంకర్ పార్కులో ఆదివారం జరిగిన నూతన క్యాబినెట్ విస్తరణ సమావేశంలో ఈ అవార్డును గవర్నర్ ఎల్లగౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతిరోజు ఎన్నో రకాల ఒత్తిడిలకు గురవుతూ, కలుషితమైన ఆహార పదార్థాలను తీసుకుంటున్న మానవ శరీరానికి నడక ఒక దివ్య




ఔషధంగా పనిచేస్తుందని అనేక పరిశోధనలు రుజువు చేశాయని గుర్తు చేశాడు. ప్రతి మనిషి ప్రతిరోజు ఒక గంట పాటు నడకకు కేటాయిస్తే మిగతా 23 గంటలు సాఫీగా జరుగుతాయని ఆయన అన్నాడు. మనకున్న సమయంలో చాలా సమయాన్ని వృధా చేస్తున్నామని, దానిలో కొంత మన శరీర రక్షణకు ఉపయోగించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యకర జీవితాన్ని గడపాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ (303) వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మారపల్లి రాంచంద్రారెడ్డి, హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరెల్లి వెంకటస్వామి, కోశాధికారి కోడెల మురళి, కార్యదర్శులు వేల్పుల సంపత్ యాదవ్, పోతరాజు మల్లికార్జున్, కందుకూరి సంజీవయ్య, పర్శ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించాలి

### 13 వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్

పరకాల జనవరి 12( ప్రభాత వార్త ) ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పరకాల పురపాలక సంఘం 13 వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ కుమార్ కోరారు. ఆదివారం పరిధిలోని ఆయా కాలనీలోని శానిటేషన్



పనులను పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి, ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. అప్రమత్తంగా ఉండాలని కోరారు. వార్డులో పారిశుధ్య కార్యక్రమాలను, తాగునీటి సరఫరా పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ద్వారా వాలావరకు వ్యాధులను దూరంగా ఉంచవచ్చునని సూచించారు. వేడిగా, శుచిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. కాలువల్లో చెత్త వేయకుండా, మురుగునీరు చుట్టు పక్కల నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు.ఇంట్లో చెత్తను మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ఇంటి పరిసరాల్లో దోమలు, ఈగలు వాలకుండ జాగ్రత్తలు తీసుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి అమానుషం

నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరితే ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టడం పార్టీ ఆఫీసులను ధ్వంసం చేయడం ముర్ఖత్వమని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. నిన్న యాదాద్రి భువనగిరి జిల్లా బారాస కార్యాలయంపై దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో తప్పులను ఎత్తిచూపితే ప్రతి విమర్శ చెయ్యాలి తప్పా ఇలా ఆఫీసులపై భౌతిక దాడులకు దిగటం సరికాదని అన్నారు. హోం మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే దాడులు జరుగుతున్నాయని కాంగ్రెస్ చేసిన మోసాపాలపై బారాస యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అడిగిని ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక దాడి చేశారని పాలన వైఫల్యాలను ఎత్తి చూపిన ప్రతిపక్షంపై దాడులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శివరాత్రి స్వామి, నాయకులు మద్దెల సాంబయ్య, సంపంగి సాలయ్య పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**కావాలనే ఉద్దేశంతో చేతికొచ్చిన పంటకు నిప్పంటించారు.**

**పోలీసులు విచారణ జరిపి న్యాయం చేయాలన్న బాధితుడు మెతుకు తిరుపతిరెడ్డి.**

శాయంపేట, జనవరి 12,ప్రభాతవార్త: కావాలనే ఉద్దేశంతో చేతికొచ్చిన ఆయిల్ ఫామ్ పంటకు నిప్పంటించారని వెంటనే పోలీసులు విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుడు శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు తిరుపతి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం… శాయంపేట మండలం ప్రగతిసింగారం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్179/3 లో తనకున్న భూమిలో మూడేళ్ల క్రితం ఆయిల్ ఫామ్ తోట పెట్టారని, అయితే ఇదే గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ భర్త మోరె శ్రీనివాస్ తన భూమికి ఆనుకొని ఉన్న కందకానికి కావాలనే ఉద్దేశంతో నిప్పంటించి ఆయిల్ ఫామ్ పంటను నష్టం చేశారని వాపోయారు.గతంలో పలుమార్లు ఆయిల్ ఫామ్ పంటను నష్టం చేయాలని కుట్రలకు పన్నాగం శ్రీనివాస్ చేశారని వెల్లడించారు. మేము అడిగితే హత్యాయత్నం చేయడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ తన అనుచరులు కొంతమంది నుండి మాకు భయం ఉందని పోలీసులు రక్షణ కల్పించాలని మీడియా ముఖంగా వేడుకున్నారు. ఈ విషయంపై స్థానిక ఎస్సైని వివరణ కోరగా మెతుకు తిరుపతిరెడ్డి పిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.



## బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వార్షికోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలోని స్థానిక సిద్ధేశ్వరాలయంలో శ్రీఅయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠను పురస్క



రించుకొని విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో పరిషత్ జిల్లా కార్యదర్శి మల్యాల రవి నర్సంపేట పట్టణ బౌద్ధిక్ ప్రముఖ్ యాదండ్ల రాజు సమక్షంలో ఈ వేడుకలు నిర్వహించారు. బాలరామున్ని స్మరించుకుంటూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలరాముడి యొక్క విశిష్టత ఔన్నత్యాన్ని ప్రస్థావించారు. ధర్మరక్షణకై ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, ఉపాధ్యక్షులు మాద్గుల రవీందర్ శర్మ, కార్యదర్శి వెల్పుల శ్రీధర్, సహాయ కార్యదర్శులు రాజేందర్, ఐలయ్య, నరేందర్ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేయాలి

**దుగ్గొండి, జనవరి 12, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలని ఎంసిపిఐయు తెలంగాణ




రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఎలకంటి చిన్న ఎల్లయ్య సంతాప సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకోసం నిరంతరం కష్టపడ్డారన్నారు. దొరలు, భూస్వాములు, రజాకరులలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. దోపిడి పాలకవర్గాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్మించడమే ఎల్లయ్యకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తకొండ రాజమౌళి, గోనె కుమారస్వామి, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, ఎండి .రాజసాహెబ్, ఎల్లబోయిన రాజు, ఎండి మాషుక్, సదానందం, మార్త నాగరాజు, అనుముల రమేష్, నాగెల్లి భాస్కర్, కౌసల్య, పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

## -అట్టహాసంగా ప్రారంభమైన చెన్నమల్ల నర్సయ్య స్మారక క్రీడోత్సవాలు

**నల్లబెల్లి, జనవరి 12, ప్రభాతవార్త**

క్రీడలు స్నేహ సంబంధాలను మెరుగు పరచడంతో పాటు ఆరోగ్యం, దేహ దారుడ్యానికి దోహదపడుతాయని కబడ్డీ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు దామ సాంబయ్య మాజీ సర్పంచ్ మోర్తా రామారావు మాజీ ఎంపిటిసి గుండాల రాజకొమురయ్య, వక్తలు వైనాల అశోక్, వక్కల చంద్రమౌళిలు పేర్కొన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సంబరాల కార్యక్రమంలో భాగంగా నారక్కపేట మాజీ సర్పంచ్ సీనియర్ కమ్యూనిస్టు యోధుడు చెన్నమల్ల నర్సయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు చైతన్య, కిరణ్, ఆలోచనలు నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడలను నిర్వహించే కార్యక్రమం చేపట్టారు. ఈ క్రీడలను ప్రారంభించిన వక్తలు మాట్లాడుతూ క్రీడలతో స్నేహ సంబంధంతో పాటు పోటీతత్వం పెరిగి గెలుపు, ఓటములను సమానంగా చూసుకోవడమే క్రీడాకారుని లక్ష్యమన్నారు. స్వర్గీయ చెన్నమల్ల నర్సయ్య చేసిన సేవలను వారు గుర్తు చేశారు. ఆ మహానుభావుడి ఆత్మకు ఎల్లవేళలా శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం క్రీడలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు బొడిగె సమ్మయ్యగౌడ్, ఎండి.హుస్సేన్, కోడూరి రాజశేఖర్, పీఈటీలు రవీందర్, విజేందర్, రవికుమార్, శేఖర్, క్రీడాకారులు తదితరులు పాల్గొని క్రీడలు నిర్వహిస్తున్న చెన్నమల్ల కుటుంబాన్ని వారు అభినందించారు.



## కురుమ కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో కురుమ కుల సంఘం భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామి ఇచ్చారు. నర్సంపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో



రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు తమకు నియోజకవర్గ స్థాయిలో కుల సంఘం భవనం లేదని, భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే ఐక్యమై స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటే రూ. 20లక్షలతో భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సందీప్, జితేందర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, బీరప్ప కురుమ కుల సంఘం డివిజన్ అధ్యక్షులు బుడగొండ బిక్షపతి, కార్యదర్శి కంకల రాజ్‌కుమార్, కోశాధికారి అల్లి రవి, డివిజన్ బాధ్యులు కోరె సుధాకర్, కంచ రాజు, కంచ రవి, కొమ్మ కిరణ్, అమ్మ కిరణ్, చీర వెంకటనారయణ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన ఎండి ఆయుబ్‌పాష కుమారుడు దావూద్ వివాహం నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎండి.అబీబ్‌ఖాన్(బాబా) కూతురుతో సిటిజన్ క్లబ్‌లో జరుగగా ఈ వివాహానికి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ మెంబర్ పెండెం రామానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, కౌన్సిలర్‌లు ములుకల సాంబయ్య, ఒర్సు మంజుల, తుమ్మలపల్లి సందీప్, గండి గిరిరాజు, గాజుల రమేష్, మోటం రవి, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**నెక్కొండ, జనవరి 12, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంకగాంధీ



జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జైలక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహమ్మద్, అన్వర్, బొడ్డుపల్లి యాదగిరి, చెన్నరెడ్డి, ఉప్పుల లక్ష్మణ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కోతుల పట్టివేతపై వడ్డెరగూడెంవాసుల హర్షం

**గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త**

తన స్వంత డబ్బు రూ.లక్షల్లో వెచ్చించి నెల రోజుల పాటు గూడూరు గ్రామపంచాయతి శివారులో కోతుల బెడద నివారణకు కృషి చేసిన మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలుకు



అభినందనల వెల్లువ కొనసాగుతూనే ఉంది. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటి వరకు రెండువేల పైచిలుకు కోతులను పట్టించి సుదూర అడవుల్లో వదిలిపెట్టించిన కొమ్మాలునాయక్‌ను పలు కుల సంఘాల ఆధ్వర్యంలో అభినందిస్తూ శాలువాలతో సన్మానించిన విషయం తెలిసిందే. కాగా పంచాయతి పరిధిలోని వడ్డెరిగూడెం ప్రాంతవాసులు కూడా ఆదివారం కొమ్మాలును తమ ఆవాస ప్రాంతానికి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. మహిళలతోసహా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, రాసమల్ల యాకయ్య, వడ్డెరిగూడెం గ్రామపెద్దలు, గ్రామవాసులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి

**కేసముద్రం, జనవరి 12, ప్రభాతవార్త**

స్వామి వివేకానంద జయంతి వేడుకలను బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రంలో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పాదిలి నర్సింహారెడ్డి, వల్లభు వెంకటేశ్వర్లు, లంకలపల్లి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరాచారి, భువనగిరి ఉపేందర్, ఉప్పునూతల రమేష్, రాములు, కరుణాకర్, వెంకన్న, రవీందర్‌రెడ్డి, చారి, చంద్రకళ, సంపత్, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

